గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

సంపుటి 16 సంచిక 108 * హైదరాబాద్ 25-4-1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

కాశ్మీర్ చర్చల్లో పరిష్కారధోరణి మృగ్యం

కరాచీ, ఏప్రిల్ 24: ఇండోపాక్ కాశ్మీరు చర్చలు మూడోనాటి సమావేశం అనంతరం కూడా ఏమీ పరిష్కార ధోరణికి వచ్చినట్లు కనిపించలేదు. ఆరోసారి యీ చర్చలు కొనసాగాల్సిందే లేనిది లేపుఉదయం వేల్పబడుతుంది. భారత ప్రతినిధివర్గం లేపు సాయంత్రం ఢిల్లీకి బయలు దేరనుంది. మత ప్రాతిపదికపై కాశ్మీరులోయను పూర్తిగా కోరడమూ, సింధు నదీజలాల ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ ప్రయోజనాలు పరిరక్షించబడినా జమ్మూలోని చీనాబ్‌నది పరివాహ ప్రాంతాన్ని కూడా కోరడమూ ఆమోదింపరానివని ఇండియా నిరాకరించింది. నేటి సాయంత్రం అమెరికా రాయబారి, బ్రిటన్ హైకమీషనరు భూటోను కలిసి చర్చలు విఫలం కానియవద్దని సలహా ఇచ్చారని భావించబడుతున్నది.

నేడే ప్రవేశించండి!

మీరు ఏ పరీక్షలో స్యాసయినా, తప్పినా

ఇ, ఎస్, ఎల్, సి. (సప్లిమెంటరీ)

(8 వ తరగతి)

ఆంధ్ర మెట్రిక్

పరీక్షలకు 1964 మార్చిలోనే మళ్ళీ కూర్చునుటకు సదవకాశం!

గమనిక: బాలికలకు ప్రత్యేక బోధనాసౌకర్యం.

శ్రీనివాసా కాలేజ్ ఆఫ్ కామర్స్,

3-4-424/6, నారాయణగూడ, హైదరాబాద్.

102364

జోర్డాన్ పశ్చిమతీరాన ఇజ్రాయిల్ సేనల సమీకరణ

చక్కెర ధర కిలో రు. 1.18

జంటనగరాల్లో టోకు వ్యాపారుల నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 24

జంటనగరాలతో కలుపుకొని హైదరాబాదు జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 1870 టన్నుల చక్కెరను యీ నెలకు కేటాయించింది. రేపు సాయంత్రానికి చక్కెర స్టాకు గోదాముల నుండి విడుదలవుతుంది. జిల్లాలో చక్కెర చిల్లర ధర కిలోగ్రాం రు. 1.18 గా కలెక్టర్ నిర్ణయించారు.

ప్రభుత్వ నేడొక పత్రికటనను విడుదలచేస్తూ చిల్లర వ్యాపారస్తులు తమ చక్కెర సప్లయిలను 26 వ తేదీ ఉదయము నుండి పొందవచ్చునని తెలిపింది.

25 వ తేదీ సాయంత్రం మాత్రం నిజాం చక్కెర ఫ్యాక్టరీ గోదాముల వద్ద నిర్ణీతధరకు కొంత చక్కెర కొనుగోలు చార్లకు అమ్మబడుతుంది.

జంటనగరాల్లో చక్కెర టోకు వ్యాపారస్తులుగా దినువారిని కలెక్టరు నియమించారు:

బేగంబజారులోని గోపాల్ ట్రేడింగు కంపెనీ, నూరుద్దీన్ కర్తాలీ అండ్ కో, రామేశ్వరలాల్. రాం గోపాల్, ఇండో ట్రేడింగు కంపెనీ, సజీద్ అన్వర్, నేవడిరాం మంగల్ మల్, ఇబ్రాహీం అండ్ కో. హబీబ్ అండ్ కో, హజీమూసా మహ్మద్; ముక్తారుగంజ్‌లోని కె. ఎస్. మోహిందరు సింగ్, సత్యనారాయణ శంకరులాల్; ప్రేంచంద్ చాగన్‌లాలు (నాంపల్లి); కేసరీమల్ రతన్ లాల్ (ఇసామియాబజారు); సికింద్రాబాదులోని దపామల్ రాం చంద్, డైమండ్ ట్రేడింగు కంపెనీ; హాజీ షేక్ అహ్మద్ (మీరాలం మండి); ప్రభుత్వోద్యోగుల కొనుగోలు సహకార సంఘం, గ్రేటరు హైదరాబాదు కేంద్ర కొనుగోలు సహకార స్టోర్సు, లో ఆదాయ సెంట్రలు ట్రేడింగు సొసైటీ.

వృథాగా చెట్లు నరికే వారికి శిక్ష

కేంద్రంచే నమూనావృక్ష సంరక్షణ శాసనం తయారీ

హైదరాబాదు, ఏప్రిల్ 24

వృక్ష జాతులు నాశనం కాకుండా, సంరక్షించేందుకుగాను "ఒక నమూనా శాసనా"న్ని రూపొందించే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. చెట్లు చేమలను యిష్టమొచ్చినట్లు కొట్టివేసే వారికి యీ శాసనం క్రింద కఠినశిక్ష విధించవచ్చును. రాష్ట్రాలలో యీ శాసనాన్ని ప్రవేశపెట్టేందుకుగాను యీ శాసనాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపనున్నారు.

ఈవాళ యిక్కడ జరిగిన కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి, శ్రీ ఎస్. కె. పాటిల్ పై విషయం తెలియజేశారు.

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకుగాను అనువైన పాంతాలలో భూమి శిస్తుకంటే ముందరా ఇవ్వవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు సూచిస్తానని కూడా శ్రీ పాటిల్ అన్నారు.

అటవీ సంపద అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికాకాలంలో రూ. 27 కోట్లు కేటాయించగా, తృతీయ ప్రణాళికలో ఆ మొత్తాన్ని రూ. 51 కోట్లకు పెంచారని యీ సంఘానికి తెలియజేయబడింది.

1963-64 లో 6 లక్షల టన్నుల నర్రజని ఎరువులు అవసరమనీ, అయితే అందులో దాదాపు 4.6 లక్షల టన్నుల నర్రజని ఎరువు మాత్రమే లభ్యమవుతుందనీ కేంద్ర వ్యవసాయ మంత్రి, డాక్టర్ రామసుభాగ్‌సింగ్ యీసంఘానికి తెలియజేశారు.

బల్లేవ్‌గఢ్ కోటలో ప్రేలుడు ప్రమాదం

పాట్నా (మధ్య ప్రదేశ్), ఏప్రిల్ 14

మధ్యప్రదేశ్‌లోని తికమ్‌గర్ జిల్లాలోగల పాతబల్లేవ్‌గఢ్ కోటలో గతసోమవారం జరిగిన ప్రేలుడు ప్రమాదములో ఇద్దరు చనిపోయారు. పలువురు గాయపడినారు. ఈ కోటలో భూగర్భములు తుపాకిమందు నిలువచేసి ఉంచబడినదట. అదిప్రేలి కోటగోడ బీటలు వారినది. ఈ ప్రేలుడు జరిగిన స్థలాన్ని పరిశీలించుటకు పోలీస్ డి.ఐ.జి. జిల్లా సీనియర్ అధికారులు ప్రయాణమై వెళ్ళారు. తికమ్‌గర్- పాలకులు ఈ కోటను నిర్మించారు. దీనికి మూడు వైపులా పెద్దసరస్సు కలదు.

కేసుల విచారణలో ఎం. పి. ల జోక్యం

స్పీకరు హనుకుంసింగ్ రూలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఏవ్యక్తిపైన న్యాయాలేక కోర్టు సంబంధమైన విచారణ జరుగుతుండగా ఆ విచారణలో మాట్లాడేందుకు బీసుకొని రావడానికి పార్లమెంటు సభ్యులు ఏవైనా ప్రయత్నించడం సరియైనచర్య కాబోదని ఒక పేజీ అట్టి విచారణను ఏదైనా మజ్రాగము జరుపుతుంటే ఆ కేసు నిజానిజాలను తమకు తెలిసినంతవరకు ఎం. పి. లు పత్రులకు నివేదించడంలో తప్పు లేదని నేడు లోకసభలో స్పీకరు హనుకుంసింగ్ రూలింగ్ ఇచ్చారు.

ఒకకేసు విచారణ జరుగుతున్నప్పుడు దానిని ఉపసంహరించుకోవలసినదిగా పార్లమెంటుసభ్యుడు కోరడం ఎంతవరకు తగునుఅని మిస్టర్. వి. కామత్ (ఎం. ఎస్. సి.) ప్రశ్నించగా స్పీకర్ పై విధంగా తెలిపారు. కామత్ మెస్సర్స్ సిరాజుద్దీన్ అండ్ కంపెనీ కేసులో కాంగ్రెస్ సభ్యుడు అన్సార్ హర్వాని ఆర్థికమంత్రి లేఖనుప్రాయడాన్ని పేర్కొని పై ప్రశ్నపై ఇది న్యాయ విచారణలో లోతైన్యాన్ని కల్గించునన్నటులకాదా? అనిఅడిగారు

నల్లగొండ, హైదరాబాదు సరిహద్దువద్ద "స్వాగత ఫలకం" స్థాపన

నల్లగొండ, ఏప్రిల్ 24

నల్లగొండ జిల్లా ప్రాముఖ్యతను, ఇక్కడి ప్రముఖ స్థలాల వివరాలను తెలుసుకోవడానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం హైదరాబాదు నల్లగొండ సరిహద్దువద్ద ఒకస్వాగతఫలకంస్థాపించబడింది. భూదానోద్యమానికి నల్లగొండ పుట్టినిల్లుఅన్న విషయాన్ని ఈ బోర్డుపై ఉల్లేఖించారు.

ఈ జిల్లాలో చూడవలసిన వివిధ స్థలాల పేర్లను కూడా బోర్డుపై పేర్కొన్నారు. నాగార్జునసాగరం, యాదగిరిగుట్ట, కొలనుపాకన్ జైగుడి, మట్టపల్లి మహిళా పంచాయతి. ఈసరిహద్దువద్దనే నల్లగొండ జిల్లాకు సంబంధించిన వివరాలన్నీ యాత్రీకులు తెలుసుకోవచ్చు.

హోంశాఖ ఉపమంత్రి లక్షదీవుల పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర హోంశాఖ ఉపమంత్రి యీ యేడాది ఉత్తరార్థంలో కేంద్రపాలిత ప్రాంతమైన లక్షదీవులను సందర్శించాలని తలపెట్టారు.

ఈవాళ లోకసభలో స్టేటుమంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్‌నావిస్ ఈవిషయము తెలియజేశారు.

శ్రీ యస్. ఆర్. మసానీని స్వతంత్ర పార్టీ నామినేట్ చేసింది.

స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది.

యుద్ధమేవస్తే అరబ్ సమాఖ్య రాజ్యాల సంసిద్ధత

పదిలక్షలమంది పాలస్తీనా శరణార్థులకు కెయిరో నాయకత్వం ఆవశ్యకత

కెయిరో, ఏప్రిల్ 24

జోర్డాన్ నది పశ్చిమ తీరం వెంబడి ఇజ్రాయిల్ దళాలు కేంద్రీకృత మవుతున్నందున అరబ్ సమాఖ్యగా ఇటీవల ఏర్పడిన ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇరాక్, సిరియాలలోని సేనా నివహాలన్నీ ఎప్పటికప్పుడు యుద్ధానికి సిద్ధముగా నిలుపబడ్డాయని తెలుస్తున్నది. అరబ్ సమైక్యత సుస్థిరపడే లోపునే ఇజ్రాయిల్ యుద్ధానికి దిగవచ్చునని రాజకీయాభిజ్ఞులు సందేహిస్తున్నారు.

జోర్డాన్‌లోని పరిస్థితులు, పరిణామాలపట్ల కెయిరో, బాగ్దాద్, డెమాస్కస్‌లు (అరబ్ సమాఖ్య రాజ్యాల రాజధానులు), శ్రద్ధాసక్తులతో అన్ని వివరాలూ గ్రహిస్తున్నాయి. ఇజ్రాయిల్ దళాల మోహరింపు సాగుతున్నందున అది యుద్ధంగా రూపొందితే సత్వర చర్యలకు దిగేందుకు ఇతర అరబ్‌లీగ్ రాజ్యాలతో కూడా సంప్రదింపులు సాగుతున్నాయి.

జోర్డాన్‌లో నాసర్ అనుకూల ప్రభుత్వ ఏర్పాటుకై హుస్సేన్ రాజుకు వ్యతిరేకంగా ఉద్యమం సాగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే. హుస్సేన్ రాజు ప్రతిఘటన శక్తి బలహీనమైపోయి జోర్డాన్‌లో నాసర్ అనుకూల ప్రభుత్వమే ఏర్పడితే జోర్డాన్ పశ్చిమ తీరాన్ని ఆక్రమించుకోగలమని ఇజ్రాయిల్ ఒక హెచ్చరికచేసి ఉంది.

ఇజ్రాయిల్ ముప్రతిముండలి నేడు అత్యవసర సమావేశం జరిపింది. జోర్డాన్‌లో హుస్సేన్ రాజుఅజ్ఞాయిషీ తొలిగితే ఏమిచేయాలని ఈ సమావేశంలో తర్జనభర్జన చాలించబడినట్లు తెలుస్తున్నది.

జోర్డాన్ పశ్చిమతీరానికి తూర్పు తీరానికీ యిప్పుడు ఏమాత్రం సంబంధాలేకుండా ఉన్నదట. నిన్నటినుండి నాసర్ అనుకూల ప్రదర్శకులు జోర్డాన్ సేనలతో ఘర్షణపడుతున్న పరిస్థితుల్లో జోర్డాన్ పశ్చిమ, తూర్పు తీరాలు రెండూ పూర్తిగా విడివడినట్లు తెలుపబడుతున్నది.

అరబ్ రాజ్యాలనుండి వేరుగా వ్యవహరించే జోర్డాన్ రాజు విధానాన్ని జోర్డాన్ పశ్చిమతీరంలో ఉన్న 10 లక్షల మంది పాలస్తీనా శరణార్థులూ వ్యతిరేకిస్తున్నారు. పాలస్తీనాలో తాము నష్టపోయినఆస్తులనుపొందనైనా వారు కెయిరో నాయకత్వంకోసం ఎదురు చూస్తున్నారు. ఇందుకోసమే పాలస్తీనా శరణార్థులు జోర్డాన్ కూడా అరబ్‌సమైక్యతకు తోడ్పడితే ఈ ఐక్యశాశక్తి ద్వారా తమడిమాండ్లు తీర్చుకోనేవీలుంటుందని ఆశిస్తున్నారు.

కృశ్చేవుతో బ్రిటన్, అమెరికాల రాయబారుల మంతనాలు

జెనీవా అణ్వస్త్ర నిషేధ చర్చల ప్రతిష్టంభన రద్దుకు

మాస్కో, ఏప్రిల్ 24

అణ్వస్త్ర ప్రయోగాల నిషేధ చర్చలు జెనీవాలో ప్రతిష్టంభనకు గురయిన పరిస్థితులపై యీ వేళ రష్యాప్రధాని కృశ్చేవుతో మిలిన్‌లో కలిసి బ్రిటన్, అమెరికాల రాయబారులు దాదాపు గంటన్నరసేపు చర్చించారు.

జెనీవాచర్చల ప్రతిష్టంభనను తొలగించడానికి నూతన సమాలోచనలకై అభ్యర్థించడానికి వారిరువురూ కృశ్చేవును కలిశారు.

జెనీవాలో 17 రాజ్యాల నిరాయుధీకరణ సంఘపు మూడుఅగ్రరాజ్యాల ఉపసంఘంలో ఏర్పడిన క్లిష్టతను తొలగించే నిమిత్తం విదేశాంగ మంత్రుల సమావేశం జరుపాలని కూడా బ్రిటిష్, అమెరికను రాయబారులు కృశ్చేవుకు సూచించగలరని తెలుసబడింది.

హోంశాఖ ఉపమంత్రి లక్షదీవుల పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర హోంశాఖ ఉపమంత్రి యీ యేడాది ఉత్తరార్థంలో కేంద్రపాలిత ప్రాంతమైన లక్షదీవులను సందర్శించాలని తలపెట్టారు.

ఈవాళ లోకసభలో స్టేటుమంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్‌నావిస్ ఈవిషయము తెలియజేశారు.

బియ్యం, గోధుమల కొనుబడి ధరలు మణుగుకు రు. 1 హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24.

ఈయేడాది బియ్యం, గోధుమల కొనుబడి ధరలను దామాషాన మణుగుకు రూపాయి హెచ్చడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ధరలు తగ్గిన పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదుకోడానికి ఉద్దేశించిన యీ ధరల సహాయపథకం గోధుమలకై 1962 మార్చిలోను బియ్యానికై 1962 డిసెంబరులోనుఅమలుపరిచారు.

ఈ పథకంక్రింద వివిధరకాల గోధుమలకు కొనుబడిధరలు రు. 12 నుండి రు. 14 వరకు నిర్ణయమయ్యాయి. అలాగే వివిధ రాష్ట్రాలందు బియ్యం కొనుబడిధరలు రు. 12 నుండి రు. 15.37వరకు నిర్ణయింపబడి ఉన్నాయి.

గోదావరిపై ధవళేశ్వరం వద్ద రెగ్యులేటర్, రోడ్డుబిడ్జి

నదీజలాల సమస్యపునః పరిశీలన వాగ్దానాన్ని గూర్చి కనుక్కుంటున్నామని శ్రీ సుబ్బారెడ్డి

హైదరాబాదు, ఏప్రిల్ 24

నదీజలాల సమస్యపై కేంద్రము తీర్పును తిరుగ తోడజేసే ప్రయత్నము జరుగుతున్న పరిస్థితిలో రాష్ట్రమంత్రివర్గ ప్రతినిధులు కేంద్ర మంత్రి ఇబ్రాహీంను కలువనున్నారు. సమయము నిర్దేశించాల్సిందిగా రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. నేడు ఇబ్రాహీంకు తంతి నిచ్చారు.

కృష్ణా గోదావరి జలాల కేటాయింపు సమస్యను తాము రెండవమారు పరిశీలించగలమని మహారాష్ట్ర ప్రతినిధివర్గానికి కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి ఇచ్చిన హామీని గూర్చి ఢిల్లీనుండి మంత్రివర్గ మరియు అధికార స్థాయిలో వివరాలు తెలుసుకొనడానికి తాము ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రిని కలిసిన మహారాష్ట్ర ప్రతినిధివర్గం తెలిపిన అభిప్రాయాలే పత్రికలలో పడినవి, అసలు విషయాన్ని వివరంగా తెలుసుకోవాలి అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నదీజలాల వివాదంలో తాత్కాలికంగా ఇచ్చిన అవార్డులను మాన్పించి కృష్ణా నదీజలాలను పశ్చిమంవైపు మళ్ళించుకొనడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది అని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి తెలిపారు.

రు.15కోట్లఖర్చుతో రాష్ట్రప్రభుత్వం ధవళేశ్వరం వద్ద గోదావరినదిపై రెగ్యులేటర్ మరియు రోడ్డుబ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించినదని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు. ఇప్పటి బ్యారేజి చాలా పాతదయినందున రెగ్యులేటర్ నిర్మాణం అవసరమవుతున్నదని అదనముగా నిర్మింపబడే ఈ బ్యారేజివల్ల రెండవ పంటకు పది లక్షల ఎకరాలకు నీరును ఇవ్వగలదని వీరన్నారు. ఈ ప్రాజెక్టుకు డబ్బు నాల్వవ ప్రణాళికలో తమకు లభించనిచో ఆ ప్రాంతం రైతులనుండి రు. 5 నుండి 10 కోట్ల వరకు ఋణాన్ని సేకరించగలమన్నారు. కొత్తగా కట్టుబోయే బ్యారేజివల్ల కాకినాడ ప్రాంతం రైతులకు లాభం ఉంటుందని ఈ నెల 27 న రాజమండ్రి వెళ్ళినప్పుడు తాము ఈ ప్రాజెక్టు గూర్చి వివరంగా పరిశీలించగలమని అన్నారు,

.....

బ్రిటిష్ వాణిజ్యనౌక ముంపు

బ్రిస్టల్, ఏప్రిల్ 24

939 టన్నుల బ్రిటిష్ వాణిజ్యనౌక "కాటో" బ్రిస్టల్ రేవు ముందు మరో నౌకతో గ్రుద్దుకొని మునిగి పోయింది ఎవరైనా మరణించినదీ లేనిదీ ఇంకా తెలియరాలేదు. "కాటో" నౌకలోగల వన్నెందు మంది ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు.

జర్నలిస్టులు. విద్యామంత్రిపై ప్రధాని విసుర్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అధికార భాషల బిల్లుపై నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ జర్నలిస్టులను, విద్యాశాఖ మంత్రిని విమర్శించారు. జర్నలిస్టులు ఒక భాషనుండి మరోభాషలోకి తర్జుమా చేయడములో సరైన తర్జుమా సక్రమత్తు అనీ ఈ జర్నలిస్టుల అనువాదాలవల్ల జాతీయ భాషలను ప్రయోజనము ఉంటుందా అని సందేహిస్తున్నానని ప్రధాని అన్నారు.

విద్యామంత్రి హిందీ వ్యాప్తికి తీసుకుంటున్న చర్యల ఫలితము సినిమాలద్వారా హిందీకి లభిస్తున్నంత వ్యాప్తి వరకైనా ఉండడము లేదని కూడా ప్రధాని అన్నారు.

పోచంపల్లిలో సమాచార శాఖచే వివరణాత్మక ప్రదర్శనలఏర్పాటు

నల్లగొండ, ఏప్రిల్ 24

దేశంలోజరుగుతూన్న రక్షణప్రయత్నాలను తెలియచేసే ఒక ప్రదర్శనాన్ని భూదాన వారోత్సవ సందర్భంగా పోచంపల్లి గ్రామంలో సమాచార శాఖవారు యేర్పాటు చేశారు.

నల్లగొండజిల్లాలో రక్షణ నిధి సేకరణలను గూడాన్నోద్యమ వివరాలు ఈ ప్రదర్శన తెలియజేస్తుంది.

మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు మున్నగువాటిద్వారా స్వదేశీయోత్పత్తిని పెంచే విషయాలను తెలిపే ఒక స్టాలును వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసింది.

స్వర్ణకారుల పునరావాస పథకాలు

కేంద్రంసంసిద్ధంగావున్నట్లు రాజ్యసభలో శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బంగారం కంట్రోలు నిబంధనల అమలు ఫలితంగా నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాసం కల్పించే పథకాలను అమలు పరచడానికై వలసిన సాధన సంపత్తిని గ్రాంటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు రాష్ట్రప్రభుత్వాలకు సూచించడం జరిగిందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు రాజ్యసభలో చెప్పారు.

దాదాపు 150 మంది స్వర్ణకారులు ఆత్మహత్య చేసుకున్నారని శ్రీ భూపేష్ గుప్తా పేర్కొగా అది అత్యుక్తి అని శ్రీ దేశాయి అభివర్ణించారు.

స్వర్ణకారులకు సహాయకరచర్యలు గైకొనే సమస్యపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం మధ్య ఎట్టి విభేదాలులేవని ఉపమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారనీ, స్వర్ణకారులకు పెక్కువిధాలుగా సహాయం చేయడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు శ్రీ భగత్ చెప్పారు.

స్వర్ణకారులకు ప్రస్తుతం గైకొంటున్న సహాయక చర్యలను వివరిస్తూ వివిధ ఎంప్లాయిమెంటుఎక్సుఛేంజీలలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఏర్పాట్లు చేయబడ్డాయని శ్రీ దేశాయి అన్నారు.

ఉద్యోగాలు ఇచ్చేవిషయంలో స్వర్ణకారులకు సముచిత ప్రాధాన్యం ఇచ్చే ప్రతిపాదనలు, వయఃపరిమితుల తగు విధంగా సడలించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆయన అన్నారు.

ఇతర వ్యాపారాలుగాని లేదా వృత్తిగానీ, కొనసాగించడానికై భూమి, మిషనరీ, లేదా పరికరాలు కొనుగోలు చేయడానికై ఋణాల రూపంలో నిరుద్యోగులైన స్వర్ణకారులకు ముజూరు చేసేవిషయాన్ని, పారిశ్రామిక సహకారసంఘాల ఏర్పాటుకై కానలసిన ఋణాలు లేదా సబ్సిడీలు ముజూరు, పాఠశాలలో చదువుకునే పిల్లలకు స్కాలర్ షిప్పులువంటి ఇతర సౌకర్యాలు కలిగించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తెలియజేసినట్టు శ్రీ దేశాయి చెప్పారు.

111 మంది తమిళ నేషనల్ పార్టీ వలంటీర్లు అరెస్టు

మద్రాస్, ఏప్రిల్ 24

తమిళనేషనల్ పార్టీ వలంటీర్లు 111 మందినిపోలీస్‌లు నేడుఅదుపులోనికితీసుకున్నారు. జార్జి టౌన్ పెరిఫోస్ ఆఫీస్ ఎదుట కల హిందీ బోధ స్కీము ఆఫీసుముందు ఈ వలంటీర్లుపికెటింగ్ చేస్తుండగా ఈ అరెస్టులు జరిగినవి.

ఈ అరెస్టయిన వారందరినీ 15 దినాలు రిమాండులో ఉంచారు. వీరిలో ముగ్గురుకార్పొరేటర్లు, ఇద్దరు స్త్రీలూ ఉన్నారు.

అధికార భాషల బిల్లుకు వ్యతిరేకముగా యీ ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. ద్రవిడమున్నేట్ర కజగం నుండి విడిపోయిన ఈ తమిళ నేషనల్ పార్టీకి మాజీ ఎం. పి. శ్రీ ఇ. వి. వి. సంపత్ నాయకుడు.

ఎలిగడ గ్రామంలో విద్యుత్ సరఫరా విస్తరణ

హైదరాబాద్, ఏప్రిల్ 24

కరీంనగరు జిల్లా, సుల్తానాబాదులోని ఎలిగడ గ్రామానికి 51 గృహవసరాలు, 10 వ్యవసాయ అవసరాలు, 1 పారిశ్రామిక సంస్థ, 24 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృతపరచడానికి చీఫ్ ఇంజనీరు (ఎలెక్ట్రిసిటీ ప్రాజెక్టులు, బోర్డు) ఒక ప్రతిపాదనను ఆమోదిస్తూ, ఈ పథకానికి రు. 86,080 లను కూడా మంజూరు చేశారు.

సంత్ ఫతే సింగ్ అంతర్ధానం

అమృతసర్, ఏప్రిల్ 24

అకాలీదళ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ నేడు అకస్మాత్తుగా ఎక్కడికో ఏకాంతవాసానికి వెళ్ళిపోయారు. ఆయన ఆజాపజా ఎవరికీ తెలియదు.

అకాలీదళ కార్యదర్శి శ్రీ అర్జున సింగ్ బుద్ధిరాజా నేడీ విషయం పత్రికలవారికి వెల్లడిస్తూ ఉదయం సంత్ ఫతేసింగ్ ఒక నీవులో బైలుదేరి వెళ్లారనీ జీపు, డ్రయివరూ మాత్రం తిరిగి వచ్చారనీ అన్నాడు. అమృతసర్-జలంధర్ రోడ్ పైగల ఇయాన్ వద్ద ఫతేసింగ్ జీపుదిగి డ్రయివరును వెళ్ళిపొమ్మని తన విషయం ఎవరికీ చెల్లడించవలదని కోరారట.

సంత్ ఫతేసింగ్ ప్రక్కమీద గురుముఖలో వ్రాసిఉన్న ఒకప్రకటన దొరికిందని చెప్పి శ్రీ బుద్ధిరాజా ఆ ప్రకటనను విలేఖరులకు చదివి వినిపించారు. కాంగ్రెసులో చేరిన అకాలీలను తిరిగి అకాలీదళంలోకి రప్పించడానికి చేస్తున్న ప్రయత్నాలలో జోక్యాతిసుకొని ప్రభుత్వం అకాలీన్ని అరెస్టుచేయడమువట్ల ఫతేసింగ్ విచారాన్ని వ్యక్తపరిచాడు. పంజాబులో ప్రతిపక్షాలబలం 70శాతం. కాంగ్రెసు బలం 30 శాతం. అయితే ఈ 70శాతం బలాన్నీ కాంగ్రెసు అణచివేస్తుందా అని ఫతేసింగ్ ప్రశ్నించాడు.

ఈ అవాంతర పరిస్థితిలో సిక్కులు ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టదలచలేదని ఫతేసింగ్ తాను వ్రాసి విడిచి వెళ్ళిన ప్రకటనలో తెలిపారు.

మరో 146 గురు భారత సైనికుల అప్పగింత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఈఉదయము కిబుటూరు ఉత్తరాన కాటిటుంగువద్దనై నావారు 146మంది భారత యుద్ధఖయిదీలుగల మూడవ జట్టును భారత రెడ్‌క్రాస్‌కు అప్పగించారని ఇక్కడికి వార్త చేరింది.

కమ్యూనిష్టుపార్టీ పత్రికలకు చైనా బ్యాంకులో ఖాతాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఇండియాలో చైనాబ్యాంకు రికార్డుల్ని ఇంకా రిజర్వు బ్యాంకు పరిశీలిస్తున్నట్లు నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు. ఆ బ్యాంకును ప్రభుత్వం వశపరుచుకున్న సమయానికి 1300 మంది భారతీయులకు అందులో ఖాతాలున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

ఈ బ్యాంకు ఖాతాలున్న వాటిలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక వార్తా పత్రిక, ఒక వారపత్రిక ఉన్నాయని కూడా ఆయన వివరించారు. ఈ బ్యాంకు పుస్తకాలు చాలావరకూ చైనా భాషలో ఉన్నాయట.

878 మంది చైనీయులు స్వదేశం పయనం

చైనా ప్రభుత్వం పంపించిన నౌకలో మొదటి జట్టుగా భారతదేశంలోని 878 మంది చైనీయులు స్వదేశానికి వెళ్ళిపోయారని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ హాజర్నావిస్ నేడు లోకసభలో తెలియజేశారు.

ఇంకా రెండో జట్టులో ఎందరు డేడీ ఎవరు వెళ్ళిపోదలిచేదీ తేలలేదని కూడా ఆయన చెప్పారు.

మరో ప్రశ్నకు విదేశ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్ షా చైనాతో సరిహద్దు యుద్ధం సంభవించిన తరువాతనుండి ఇండియా చైనాలమధ్య వస్తు వినిమయం ఏమీ జరుగలేదని తెలిపారు.

ఆరు యూనివర్సిటీల్లో చైనాభాష బోధన

ఇండియాలో విదేశ భాషలు బోధించే సంస్థలు 33 ఉన్నాయనీ విశ్వభారతితో సహా 6 యూనివర్సిటిలలో చైనాభాష బోధించబడుతున్నదనీ విద్యామంత్రి శ్రీ కూలి చెప్పారు, భారతీయ అంతర్జాతీయ అధ్యయన పాఠశాలలోను ఢిల్లీలోని విదేశ భాషల పాఠశాలలోను కూడా చైనాభాష బోధిస్తారు.

విడుదలైన డిటెన్యూలు

భారతరక్షణనిబంధనల్రకారం అరెస్టు చేయబడిన మొత్తం 1043 మందిలో ఏప్రిల్ 1నాటికి 320మంది విడుదల చేయబడినట్లు కూడా నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో తెలుపబడింది.

రాజకోట నియోజక వర్గంనుండి శ్రీ మసానీ పోటీ

మద్రాస్, ఏప్రిల్ 24

రాజకోట నియోజకవర్గంనుండి లోకసభకు జరుగనున్న ఉప ఎన్నిక పోటీచేయడానికి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. మసానీ నేడు నామినేషన్ దాఖలు చేశారు.

నేపాల్ రాజు పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

నేపాల్ రాజు మహేంద్ర ఈ నెల 29 నుండి 5 రోజులు ఇండియాలో పర్యటించనున్నారు. ఆయన ఢిల్లీ, ఆగ్రా, జయపుర, బనారస్ మొదలైన నగరాలు సందర్శిస్తారు.

మంత్రులపై అవినీతి ఆరోపణలు

అటార్నీ జనరల్ రిపోర్టు నెలాఖరులోగా చేరగలదని ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కొందరు కేంద్ర మంత్రులకు వ్యతిరేకంగా చేసిన ఆరోపణలపై విచారణ జరిపిన అటార్నీ జనరల్ నుండి ఈ నెలాఖరులోగా తనకు రిపోర్టు చేరగలదని ఆశిస్తున్నట్టు ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

జరుసలెమ్‌లో ప్రశాంతత

జరుసలెమ్, (జోర్డాన్ విభాగం), ఏప్రిల్ 24

గత శనివారపు ప్రదర్శనల తరువాత జరుసలెమ్ పట్టణపు జోర్డాన్ విభాగంలో విధించబడిన కర్ఫ్యూ నిన్న నాల్గుగంటల కొరకు ఎత్తివేయబడింది. ఇప్పుడు ఈ ప్రాంతంలో ప్రశాంతత నెలకొనుచున్నది.

దుకాణాలు అన్నీ తెరువబడి క్రమంగా వ్యాపారం సాగుతున్నది. వీధులలో మాత్రం సాయుధ సైనికులు కాపలా కాస్తున్నారు. ఉదయంపూట సెక్యూరిటీ దళాలవారు పాదచారులను టాక్సీలలో వెళ్ళేవారిని కర్ఫ్యూ పాస్‌లు ఉన్నవో లేవో తనిఖీ చేస్తున్నారు. ఇట్టి అనుమతి పత్రాలు అధికారులు డాక్టర్లు కమిషనర్లు ప్రభుత్వ ఉద్యోగులు యాత్రికులు విదేశీయులకు ఇవ్వబడినవి. జరుసలెమ్ క్రొత్త పట్టణంలోను పాత పట్టణంలోను యాత్రికులు స్వేచ్ఛగా తిరుగవచ్చును.

బారోని నూనె కర్మాగార ప్రాంతంలో ప్రశాంతత

బారోని, ఏప్రిల్ 24

మొన్న ఉదయం జరిగిన సంఘటనలను పురస్కరించుకొని బారోని నూనె శుద్ధి కర్మాగారప్రాంతంలో సాయుధ పోలీసు తగు సంఖ్యలో ఉంచబడినారు. నిన్న మధ్యాహ్నంనుండి పరిస్థితి అదుపులోనికి వచ్చింది. అప్పటినుండి ఎట్టి సంఘటనలు జరుగలేదు నేడుగూడా కార్మికులు సమ్మెచేస్తున్నారు.

విద్యారక్షణ దినోత్సవం

సంగారెడ్డి, ఏప్రిల్ 24

విద్యారక్షణ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా ఉపాధ్యాయ సంఘం వారు మొన్న స్థానిక హైస్కూలులో శ్రీ భాజీ గులాం హుస్సేన్ అధ్యక్షతన ఒక బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సమావేశకులకు శ్రీ జేసుదాస్ స్వాగతం చెప్పారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. జగన్నాథరెడ్డి ప్రసంగిస్తూ, ఈ సమావేశం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామనీ, అన్నిటిల్లో కోత పెట్టినా, విద్యా విషయంలో కోత తొలగించుకోవచ్చునీ అంటూ, ఈ ఉద్యమాన్ని జయప్రదం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు. విద్యా ప్రమాణాలు పడిపోతున్నవంటూ, కొత్త ఆలోచన చెయ్యటం లేదనీ, పేనికుబిత్య, బహుళార్థ సాధక విధానాలు అనుకున్న ప్రయోజనాలు సాధించలేక పోయినవన్నారు.

సదాశివపేట సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ జె. రామిరెడ్డి ముచ్చటిస్తూ, తప్పనిసరై విద్యావిషయంలో కోత పెట్టారనీ, రానున్న సంవత్సరాలలో యిలా జరగకుండా చూడాలనీ ఈ లోపుగా తేటా యించిన సొమ్ము సద్వినియోగ పరచినట్లు రుజువు చెయ్యాలన్నారు.

శ్రీ ఎస్. విజయరాజకుమార్ తమ ఉపన్యాసంలో ప్రజాశాలల్యాలకూ ఉపాధ్యాయులన్ని తగించటానికీ ఎక్కడా సూచనలేదనీ, దుబారా శాఖలనేకం ఉండగా విద్యాశాఖలో కోత పెట్టటం అర్థరహితం అన్నారు. విద్య అన్నిరంగాలలోనూ ముడివడివున్నదనీ, దేశంలో పంటలు దెబ్బతినడానికీ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధ అభివృద్ధి కారపోటానికీ సాంకేతిక విద్యాలోపమే కారణమనీ, నేటి అత్యవసర పరిస్థితిలో సాంకేతికరంగాభివృద్ధియే తో అవసరమనీ అన్నారు.

పల్లెటూళ్లలో ఉపాధ్యాయులకు జీతాలన్ని పేర్కొంటూ, సహకార సంస్థవారి ద్రవ్య సహాయంతో జిల్లా పరిషత్‌వారు యిళ్ళ పొకర్యాలు ఏర్పరచి, ఉపాధ్యాయుల్ని ఆదుకోవాలన్నారు.

శ్రీ కృష్ణమాచారి (అడ్వొకేట్) మాట్లాడుతూ విద్యాకోత పొరపాటనీ యిది దిద్దుకోవాలనీ, ఈ విషయంలో బాధ్యత స్వీకరించిన యెడల ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు.

మెదకుజిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎం. నాగేశ్వరరావు వందన సమర్పణ అనంతరం బాలబాలికల నృత్య ప్రదర్శనతో సమావేశం ముగిసింది.

శోభకృత్ సం॥ వైశాఖ శు॥ విదియ
సా-6-22 కృత్తిక రా 1-57
ప వ 3-21 మొ: 4-46 వరకు
(శాలివాహన శకము: 5-2-1885)
25-4-68 గురువారము

"తవకుఁ దాన బంధ మొనరించు కొని యెడు పొత్తి సూలి కాయ పురువు భంగి నగుణమయ్యు సగుణ తావాప్తిఁ బొందు నతురము ప్రకృతి గుణము సంక్రమించి."

—భారతము (శాంతి)

గోల్కొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 ఏప్రిల్ 1968
గురువారము

హిందీ దురభిమానము

—(o)—

1965 తరువాత ఇంగ్లీషు భాషను అదనపు అధికార భాషగా కొనసాగించుటకు ఉద్దేశించిన బిల్లుమీద లోకసభలో చర్చ ప్రారంభమైనది. ఇంతకు కొద్దిరోజుల ముందు యీబిల్లును లోకసభలో ప్రవేశపెట్టినపుడు కొందరు సభ్యులు ప్రదర్శించిన అసభ్యకరమైన ప్రవర్తన, చేసిన అల్లరి పత్రికా పాఠకులకు తెలిసినదే; హిందీ భాషావాదుల దురభిమానము, యితర భాషలపట్ల వారి అసహనము, వారి సామ్రాజ్య తత్వము క్రుమిలించి రాగానపడి యెంత దూరము వెళ్ళినవో లోకసభలో వారు జరిపిన చేష్టలవలన స్పష్టమగుచున్నది. నిజానికి ప్రస్తుతము పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన బిల్లు వలన హిందీ భాషకు యెంతమాత్రమును నష్టము జరుగుటలేదు; హిందీ భాషను బలవంతముగ మన నెత్తిమీద రుద్దుటకు జరుగుచున్న ప్రయత్నమును యీబిల్లు నివారించదలచుట లేదు. ఈ బిల్లుప్రకారము ఇంగ్లీషు భాష కేవలము అదనపు అధికార భాషగా మాత్రమే యికముందు కొనసాగగలదు. అంటే మరొకవైపున హిందీ భాషగూడ అన్ని రంగాలయందును అధికార భాషగా వ్యవహరింపబడగలదన్నమాట. మరి యిక మొగడిని కొట్టి మొరో యన్న విధముగ హిందీ భాషావాదులు కొంపలు మునిగినట్లు గోలచేయవలసిన అవసరము యేమొచ్చినది?

ఈమాత్రము గూడ ఇంగ్లీషు భాష ఉండరాదని యీ హిందీ వాదుల పిడివాదము. కాని అసలు అన్యాయము హిందీ భాష మాతృ భాష కానివారికి జరుగుచున్నది. దేశములో అత్యధిక సంఖ్యాకులకు హిందీ భాష ఇంగ్లీషుభాషతో పాటుగ నైనా అధికార భాషగ నుండుట యిష్టము లేదు. అత్యధిక సంఖ్యాకుల సమ్మతిని పొందలేని భాష, అధికార భాషగ పనికివచ్చుటకు అర్హత లేనటువంటి, సుసంపన్నము కాని భాష మనదేశములో అధికార భాష స్థానాన్ని యేవిధముగ ఆక్రమించగలదు; యిది కేవలము దురాక్రమణ తప్ప మరొకటి కాదు మెజారిటీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకముగ హిందీ భాష అధికార భాష స్థానమును అధివసించుచున్నది. ప్రజాస్వామ్యములో విశ్వాసమున్నవారందరును హిందీ భాష యొక్క యీ దొడ్డిదారి ప్రవేశాన్ని తీవ్రముగ గర్హించగలరు.

హిందీని తొందరపాటుతో ప్రవేశపెట్టుట జరుగదని ఒకవైపున ప్రభుత్వమువారు ప్రకటనలు చేయుచున్నారు; మరొకవైపున యీ ప్రకటనలకు వ్యతిరేకముగ "ఆచరణ" కనబడుచున్నది. మన రాజ్యాంగ చట్టము ప్రకారము అధికార స్థాయి కార్యక్రమాల కొరకు అంతర్జాతీయ అంకెలను ఉపయోగించవలసియున్నది కాని యీ నియమము తమకు వర్తించదని కాబోలు హిందీ వాదులు "రైల్వే గైడు"లలో హిందీ అంకెలనే వాడుచున్నారు. ఇది ప్రభుత్వము వారి ఆధ్వర్యమున జరుగుచున్న పనిగదా! కనీసము ప్రభుత్వ హిందీవాదులకైనా యీమాత్రము రాజ్యాంగ చట్ట పరిజ్ఞానము ఉండగూడదా! హిందీ నిర్బంధన పాలబడిన మరొక రంగము పబ్లిక్ సర్వీస్ కమిషన్. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో హిందీ భాషవారు ఇంగ్లీషుకు బదులుగా హిందీని ఉపయోగించవచ్చునట. హిందీ భాష మాతృ భాష కానివారికి యిది ఘోరమైన అన్యాయము. ఇందువలన సర్వీస్ కమిషన్ పరీక్షల స్థాయి గూడ హిందీ భాష స్థాయికి దిగజారి పోగలదు.

ప్రస్తుతము లోకసభలో చర్చింపబడుచున్న బిల్లు హిందీ భాషేతరులకు పూర్తి సంతృప్తి నికలిగించుటలేదు. వీరహిందీ వాదును చల్లబరచే ఉద్దేశముతో హిందీ భాషేతరులకు కొంత అన్యాయమును తలపెట్టినట్టు పొడగట్టుచున్నది. స్పష్టమైన మాటలలో, వివిధ అర్థాలకు దారితీయని పదాలతో ఇంగ్లీషు నిరవధికముగా అనగా హిందీని యితర భాషలవారు స్వచ్ఛందముగ సమ్మతించునంతవరకు కొనసాగించుటకు వీలుగా శాసనమును యెందుకు సవరించగూడదో మాకు అనూహ్యముగ నున్నది.

సత్ప్రవర్తన, నిజాయితీ అలవర్చుకోండి

భూత్పాల్ గ్రామసభలో రాష్ట్రమంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఉద్బోధ

ఆదిలాబాదు, ఏప్రిల్ 24

రాష్ట్ర దేవాలయాల శాఖమంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఈ నెల 19న ఇచోడ్ గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంలో ఆమెకు ఘనస్వాగతమివ్వవచ్చిన ప్రముఖులలో ఆదిలాబాదు జిల్లాపరిషత్తుఅధ్యక్షులు శ్రీరంగారావు సర్పంచ్‌కర్. ఆదిలాబాదు కలెక్టరు శ్రీ ఎస్. రాఘవ, పౌరసమితి అధ్యక్షులు శ్రీ పెంకటరమణ ప్రభృతులుకలరు.

రాష్ట్ర మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి భూత్పాల్ గ్రామాన్ని సందర్శించగా శ్రీ తుక్డోజీ మహారాజ్ ఆమెకు స్వాగతంచెప్పారు.

రాష్ట్రదేవాలయాల శాఖమంత్రిణి తర్వాత గ్రామంలో శ్రీ గురుదేవ సేవాశ్రమ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగినసభలో ఆమె ప్రసంగిస్తూ దేశంలో జాతీయ సమైక్యత సాధించుటకై జరిగేకృషికి దోహదము చేయగల మంచి ప్రవర్తనను నిజాయితీని ప్రతివ్యక్తి అలవర్చుకొనవలసినఅవసరమెంతైనావున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శ్రీ తుక్డోజీ మహారాజ్ సభలో ఉపన్యసిస్తూ దేశానికిచేసే సేవకూడా భగవదారాధనలోకి రాగలదని పేర్కొంటూ దేశంలో అమలుజరుగుతున్న వివిధఅభివృద్ధి కార్యక్రమాలు జయప్రదము కావడానికై కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

దైనా దురాక్రమణ దృష్ట్యా తలెత్తిన అవాంతర పరిస్థితులను సర్దుబాటు చేయుటకై దేశవ్యాప్తముగా జరుగుచున్న ప్రతీకృతకృషిని దోహదం చేయవలసి

చైనా నియంతల పైశాచిక ప్రవృత్తి:

అభివృద్ధి సాధనకు లక్షలాది అమాయకప్రజల ఆహుతి

మొన్న ఒకరోజున పాత ఇంగ్లీషు పత్రికలు తిరివేస్తూఉంటే లోగడ నేను గమనించిన ఒక వార్త జ్ఞాకర్షకమైనది. "దీనిని ఏకరువు పోషలిజం అనాలి" అని ఉంది ఆవార్తపైన శీర్షిక. రాజకీయ సిద్ధాంతాలపట్ల ప్రత్యేక ఆసక్తి ఉన్నవాడనికాబట్టికనక అప్పట్లో ఈవార్తను గమనించి ఉండను. గడచిన ఆరు నెలల క్రిందటి, ఇంకా స్పష్టంగా చెప్పాలి అంటే గత అక్టోబర్ నుంచి మీలో చాలామంది చెప్తారే నేను రూడా చైనా గురించే శ్రద్ధగా చదువుతున్నాను. ఇంతకుముందు నేను ప్రస్తావించిన వ్యాసం చైనాకు సంబంధించినదే. కాదుకాదు- భారతదేశం మీద చైనా నాయకులు విరుచుకుపడటానికి సంసిద్ధమైనది. బహుశా ఈ సడి పుగా "నెహ్రూ సోషలిజం" అనిపిలిచిన భారత సోషలిజమును చైనా నాయకులు విపరీతంగా విమర్శించారు ఈ వ్యాసంలో. కార్ల్ మార్క్సు ఎంగెల్స్, లెనిన్‌ల ప్రవచనాలదాకా సిద్ధాంతాలకు సంబంధించిన వాఖ్యానాలు ఎప్పుడు, ఎక్కడ వచ్చినా ఆచార్య పీఠం మీదినుంచే. ఇకతిరుగులేని విధంగా నిర్ణయాలు చేసే హక్కు చైనావారు తమకు తాముగా సంక్రమింపచేసుకున్నారుగా మరి. ఆ వ్యాసం చదువుతూఉంటే అతిదారుణమైన ఏవో పాపకార్యాలకిగాను మొత్తంఒకజాతిగా మనల్ని దోషులను చేసినట్లు కన్పించింది. దానికేమిలెడి మనకంటే ఇంకా సోషలిస్టు లనిపించుకోదగిన వారినే చైనావారు దోషిగా వచ్చినట్లు రూపించారు. వారిదృష్టిలో రష్యావారేకాదు, యుగోస్లావియావారేకాదు, ఆమాటకువస్తే తామూ అల్బేనియన్లూతప్ప ప్రపంచంలో మరెవ్వరూ మార్క్సిజమును ఏమాత్రం బోధపరుచుకున్నట్లు తెక్కకాదు నిజంగా. కనుక మన భారతీయులమాట అసలు చెప్పేది ఏముంది. మనం కమ్యూనిస్టులం కూడా కాదాయె. సోషలిస్టుపద్ధతి సమాజాన్ని స్థాపించేందుకు కృషిచేస్తున్నవాళ్లం. అంతే.

చైనా వారి ఈ విమర్శవల్ల నేనేమీ తల్లక్రిందులైపోలేదు. వారు మనల్ని దూషించడం ఏమి యినా కొత్త అయితేగా. కాని తాపీగా కూర్చుని నన్ను నేనే ప్రశ్నించుకున్నా-"నిజంగా మన దేశంలోఉన్న సోషలిజం ఎలాంటిది"అని. కొత్తగా రాజ్యాంగాన్ని ఒకటి అమలులోకి తెచ్చికొని దాదాపు పదిహేనేళ్లక్రితం మనం సోషలిస్టుధ్యేయాన్ని సాధించడానికి కట్టుబడినాము. వృద్ధిలోకివచ్చే అవకాశాలు అందరికీ సమానముగా ఉండేందుకు అవకాశము, స్వేచ్ఛఉండే పద్ధతిన సాంఘికరంగానూ, రాజకీయరంగానూ- ఆర్థికరంగానూ, రాజకీయరంగానూ,సౌరులకి న్యాయం చేయూర్చడమే మన పరమలక్ష్యమని ఆ రాజ్యాంగచట్టంలో పేర్కొన్నాము. సంప్రదాయానుగుణమయిన సోషలిజం అనే పదనిర్వచనానికి సరిగా సరిపోతుంది ఈధ్యేయం. ముందు తరాల వారికి సోషలిస్టుసమాజాన్ని స్థాపిస్తామని హామీఇచ్చి నట్టయినా చెప్పుకోవచ్చు మనం.

బలప్రయోగం భారతీయతకే విరుద్ధం

ఈ హామీని సఫలం చేయడానికని మనం వాస్తవంగా ఇతరవరకూ ఇరిపినది ఏమిటి? మనం అట్టే దూరం ముందుకు సాగలేదు ఈ విషయంలో. "ఇక్కడ ఈ దేశంలో మనం సోషలిజాను గురించి ఉపన్యాసాలైతే బ్రహ్మాండంగా ఇస్తున్నాము కాని పనిమాత్రం బహునిదానముగా జరుగుతున్నది"అనిప్రధానమంత్రివాఖ్యానించి అట్టేరోజులు కాలేదు. సోషలిస్టు సమాజస్థాపన ధ్యేయాన్ని సాధించడంలో మన పురోభివృద్ధి ఇంత మందకొడిగా సాగటానికి కారణమేమిటి? కారణాలయితే చాలానే ఉన్నాయి, చాలా ముఖ్యమైనది ఏమిటంటే- సోషలిస్టు సిద్ధాంతాన్ని మనం ప్రజలపైన బలవంతాన రుద్దటంలేదు. బలప్రయోగం అనేది మన రాజ్యానికి విరుద్ధం. అంతేకాదు ఎవరుఎవరికి సంగతి సందర్భాలు నచ్చచెప్పేదద్దతి చేపట్టాలు. దీనివల్ల పనులు ఆలస్యంకావచ్చు. కావాలనుకుంటే మనం కూడా డామ్‌లు నిర్మించడానికీ, కాలవలు త్రవ్వడానికీ, ఫ్యాక్టరీలు నెలకొల్పడానికీ, కానిసజలగంచేత వారిరిచేయుచుకొని ఉండేవాళ్లమే- అలాఅయితే మనం చవర్ప్రణాళికలను సగానికిసగం వ్యవధిలో ముగించి ఉండేవాళ్లం. సంస్థానాధీశులనూ ధగమంతులయినప్రముఖవ్యాపారస్తులనూ పట్టుకుని తలలు తీయించి ఉండేవాళ్లమే మనం కూడా ఆవిధంగా అనుకుని ఉంటే. అంతేకాదు. ప్రభుత్వాన్ని విమర్శించేవారందరికీ కూడా అడ్డగతి పట్టించే వాళ్లము. అలా అయితే వర్గహితసమాజం మనదేశంలోకూడా ఏర్పడేఉండేది. కాని అలాంటప్పుడు మనం గౌరవంచూపే విలువలన్నిటినీ మట్టిపాలుచేసి ఉండేవాళ్లం. ముఖ్యంగా వ్యక్తి స్వాతంత్ర్యాన్నీ, పౌరహక్కులనీ, రాజకీయ, సాంస్కృతికరంగాలలో స్వేచ్ఛను సర్వనాశనంచేసి ఉండేవాళ్లం. సరిగా ఇక్కడే ఉంది- మన సోషలిజానికీ చైనావారి సోషలిజానికీ తేడా,

చైనాలోకూడా గమనార్హమైన ఫలితాలని కొన్నిటిని సాధించారు. కాని అందుకు అవరిమితమయిన ప్రాణనష్టం సంభవించింది. చైనాలో మావ్ సేటుంగ్ చౌ ఎన్ లై అధికారంలోనికి వచ్చిన లగాయతూ ఆ దేశములో సాధించిన అభివృద్ధికి గాను స్త్రీలూ, పురుషులూ, పిల్లలూ అంతా కలిసి 50 లక్షలమంది కోటి ముప్పయిలక్షల మంది ఆకలితో అంటుపోయినట్టు అచనా. అంటే మొత్తం నిస్కులజనాభాకు రెట్టింపు భారతీయ పైస్తవులు అంతా కలిపి ఎదుటుటారో అంత మంది చైనాలో సోషలిజం స్థాపనకు మార్గం సుకరం చేయడానికి బలి అయిపోయినారన్నమాట. ఇది విన్నవారెవరయినా అడగవచ్చు "మరి ఇది ఎలాంటి సోషలిజం" అని.

చైనా వారి ఈ విమర్శవల్ల నేనేమీ తల్లక్రిందులైపోలేదు. వారు మనల్ని దూషించడం ఏమి యినా కొత్త అయితేగా. కాని తాపీగా కూర్చుని నన్ను నేనే ప్రశ్నించుకున్నా-"నిజంగా మన దేశంలోఉన్న సోషలిజం ఎలాంటిది"అని. కొత్తగా రాజ్యాంగాన్ని ఒకటి అమలులోకి తెచ్చికొని దాదాపు పదిహేనేళ్లక్రితం మనం సోషలిస్టుధ్యేయాన్ని సాధించడానికి కట్టుబడినాము. వృద్ధిలోకివచ్చే అవకాశాలు అందరికీ సమానముగా ఉండేందుకు అవకాశము, స్వేచ్ఛఉండే పద్ధతిన సాంఘికరంగానూ, రాజకీయరంగానూ- ఆర్థికరంగానూ, రాజకీయరంగానూ,సౌరులకి న్యాయం చేయూర్చడమే మన పరమలక్ష్యమని ఆ రాజ్యాంగచట్టంలో పేర్కొన్నాము. సంప్రదాయానుగుణమయిన సోషలిజం అనే పదనిర్వచనానికి సరిగా సరిపోతుంది ఈధ్యేయం. ముందు తరాల వారికి సోషలిస్టుసమాజాన్ని స్థాపిస్తామని హామీఇచ్చి నట్టయినా చెప్పుకోవచ్చు మనం.

బలప్రయోగం భారతీయతకే విరుద్ధం

ఈ హామీని సఫలం చేయడానికని మనం వాస్తవంగా ఇతరవరకూ ఇరిపినది ఏమిటి? మనం అట్టే దూరం ముందుకు సాగలేదు ఈ విషయంలో. "ఇక్కడ ఈ దేశంలో మనం సోషలిజాను గురించి ఉపన్యాసాలైతే బ్రహ్మాండంగా ఇస్తున్నాము కాని పనిమాత్రం బహునిదానముగా జరుగుతున్నది"అనిప్రధానమంత్రివాఖ్యానించి అట్టేరోజులు కాలేదు. సోషలిస్టు సమాజస్థాపన ధ్యేయాన్ని సాధించడంలో మన పురోభివృద్ధి ఇంత మందకొడిగా సాగటానికి కారణమేమిటి? కారణాలయితే చాలానే ఉన్నాయి, చాలా ముఖ్యమైనది ఏమిటంటే- సోషలిస్టు సిద్ధాంతాన్ని మనం ప్రజలపైన బలవంతాన రుద్దటంలేదు. బలప్రయోగం అనేది మన రాజ్యానికి విరుద్ధం. అంతేకాదు ఎవరుఎవరికి సంగతి సందర్భాలు నచ్చచెప్పేదద్దతి చేపట్టాలు. దీనివల్ల పనులు ఆలస్యంకావచ్చు. కావాలనుకుంటే మనం కూడా డామ్‌లు నిర్మించడానికీ, కాలవలు త్రవ్వడానికీ, ఫ్యాక్టరీలు నెలకొల్పడానికీ, కానిసజలగంచేత వారిరిచేయుచుకొని ఉండేవాళ్లమే- అలాఅయితే మనం చవర్ప్రణాళికలను సగానికిసగం వ్యవధిలో ముగించి ఉండేవాళ్లం. సంస్థానాధీశులనూ ధగమంతులయినప్రముఖవ్యాపారస్తులనూ పట్టుకుని తలలు తీయించి ఉండేవాళ్లమే మనం కూడా ఆవిధంగా అనుకుని ఉంటే. అంతేకాదు. ప్రభుత్వాన్ని విమర్శించేవారందరికీ కూడా అడ్డగతి పట్టించే వాళ్లము. అలా అయితే వర్గహితసమాజం మనదేశంలోకూడా ఏర్పడేఉండేది. కాని అలాంటప్పుడు మనం గౌరవంచూపే విలువలన్నిటినీ మట్టిపాలుచేసి ఉండేవాళ్లం. ముఖ్యంగా వ్యక్తి స్వాతంత్ర్యాన్నీ, పౌరహక్కులనీ, రాజకీయ, సాంస్కృతికరంగాలలో స్వేచ్ఛను సర్వనాశనంచేసి ఉండేవాళ్లం. సరిగా ఇక్కడే ఉంది- మన సోషలిజానికీ చైనావారి సోషలిజానికీ తేడా,

చైనాలోకూడా గమనార్హమైన ఫలితాలని కొన్నిటిని సాధించారు. కాని అందుకు అవరిమితమయిన ప్రాణనష్టం సంభవించింది. చైనాలో మావ్ సేటుంగ్ చౌ ఎన్ లై అధికారంలోనికి వచ్చిన లగాయతూ ఆ దేశములో సాధించిన అభివృద్ధికి గాను స్త్రీలూ, పురుషులూ, పిల్లలూ అంతా కలిసి 50 లక్షలమంది కోటి ముప్పయిలక్షల మంది ఆకలితో అంటుపోయినట్టు అచనా. అంటే మొత్తం నిస్కులజనాభాకు రెట్టింపు భారతీయ పైస్తవులు అంతా కలిపి ఎదుటుటారో అంత మంది చైనాలో సోషలిజం స్థాపనకు మార్గం సుకరం చేయడానికి బలి అయిపోయినారన్నమాట. ఇది విన్నవారెవరయినా అడగవచ్చు "మరి ఇది ఎలాంటి సోషలిజం" అని.

ఇంగ్లీషుస్థానే హిందీని రుద్దడం జాతీయ సమైక్యతకే విఘాతం

కేంద్ర భాషా సదస్సు తీర్మానం

మద్రాసు, ఏప్రిల్ 24

ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టడంవల్ల జాతీయ సమైక్యతకు భంగం కలగడమేకాకుండా, ఉత్తమ ప్రభుత్వ లక్ష్యానికే విఘాతం కలిగే ప్రమాదం ఉన్నదనీ నిన్న ఇక్కడ కేంద్ర భాషాసదస్సు నిర్వహించిన ఒక సమావేశంలో తీర్మానం గైకొనబడింది.

హిందీని ప్రజలపై రుద్దడాన్ని నివారాయిదా చేయడంద్వారా ఎట్టి ప్రయోజనం ఉండదని తీర్మానం పేర్కొన్నది. శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతన వహించారు. రాజాజీ కూడా మాట్లాడారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం పశ్చిమ జర్మనీ రాక

పశ్చిమ జర్మనీ, ఏప్రిల్ 24

భారత ఉక్కు- భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వియన్నానుండి మొన్న యిక్కడికి వచ్చారు. వారం రోజులపాటు ఇక్కడ ఉంటారు.

రూర్కెలా ఉక్కు కర్మాగారము విస్తృతి చేయడానికి పశ్చిమ జర్మనీ 450 మిలియన్ మార్కులు సహాయం చేస్తున్నది. ఈ ఒప్పందానికై శ్రీ సుబ్రహ్మణ్యం గురువారం నాడు సంతకం చేయనున్నారు.

జగిత్యాల, బచ్చేలు ఓటర్లకు కృతజ్ఞతలు

కాంగ్రెసు కార్యదర్శి

హైదరాబాద్, ఏప్రిల్ 24

జగిత్యాల, బచ్చేలు నియోజకవర్గాలలో జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల ఘనవిజయానికి తోడ్పడ్డ ఉభయ ప్రాంతాలకుచెందిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు ఒక ప్రకటన చేశారు.

సిరిదని ప్రజలనుద్బోధించారు. ఆదిలాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు సర్పంచ్‌కర్ వందనసమర్పణ చేశారు. సభకు 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు. ఆదిలాబాదు జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి సర్వేక్షణక్రింద చలనచిత్ర ప్రదర్శన జరిపబడినది. ఈ కార్యక్రమం ప్రారంభములో వ్యాయామ ప్రదర్శనాలు నిర్వహించబడినవి. భజనలతో కార్యక్రమం ముగిసింది.

డుబ్రి తుఫాన్ బాధితులకు సహాయతా చర్యలు

షిల్లాంగ్, ఏప్రిల్ 24

తుఫానుతాకిడికిగురైనడుబ్రిసబ్‌డివిజన్‌లో బాధిత ప్రజలకు తోడ్పడేనిమిత్తం అస్సాం ప్రభుత్వం వైద్య తదితర సహాయతా చర్యల ప్రారంభించినది. ఈ డివిజన్‌లో తుఫానుతాకిడి వల్ల 106గురు చనిపోయారని పలువురు గాయపడినారని అచనా.

సభ్యులుగురు ప్రభుత్వ డాక్టర్లు నర్సులు రెండు సర్జికల్ యూనిట్లు రెండు రెడ్ క్రాస్ మొబైల్ యూనిట్లు ఔషధాలతోసహా డుబ్రికి పంపబడినవి. ఐదుగురు డాక్టర్లు ఇతరవైద్య సిబ్బంది తుఫానుకు అధికంగా గురైనట్టి ఆ గ్రామాలలో పనిచేస్తున్నారు. ఆస్పత్రులలో చేర్చవలసిన అవసరంలేని వారికి వారిఇండ్ల వద్దనే చికిత్సచేయబడుతున్నది. ప్రయివేటువైద్యులుగూడా వైద్య సహాయాన్ని ఇవ్వడంలో తోడ్పడుతున్నారు.డుబ్రి సివిల్ అస్పత్రిసద్గల ఒక భవనం నిరాశ్రయులయిన తుఫానుబాధితుల ఉనికికై ప్రత్యేకించబడినది.

అస్సాంప్రభుత్వ ప్రధానకార్యదర్శి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా॥ ఎ.బి.రాయ్ తుఫాను బాధితులకు వైద్యసహాయాన్ని ఇచ్చే ఏర్పాట్లు చూడటానికై ప్రత్యేకంగా నియోగింపబడినారని తెలిపారు. ఈ సహాయపనులకై ప్రభుత్వం ఇంతదాకరు. 30 వేలు రూపాయలు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయతా నిధి నుండి మరో ఇరువది వేలరూపాయలు ఇవ్వబడినవి. వస్త్రాలు పాత్రసామగ్రి బాధితులకు ఇవ్వబడుతున్నవి. డుబ్రిలోని ప్రభుత్వ గోదాముల నుండి బాధితులకు ఆహారధాన్యాలు ఇవ్వబడుతున్నవి. ఈ పాంతానికి సిమెంటు మరికొన్ని ఇనుపతీగలు పంపబడుతున్నవి. కేంద్రప్రభుత్వం ఐదువందల టన్నుల ఆహారధాన్యాన్ని సరఫరా చేయవలసినదిగా కోరబడినది. బాధితులకు సహాయపడటానికి స్వచ్ఛంద సంస్థలు గూడా ఏర్పడబడినవి.

కవి సమ్రాట్ విశ్వనాథ అభినందన సభ

పరిషత్ ఆవరణలో

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ పక్షాన శ్రీ విశ్వనాథవారి అభినందన సభ యీనెల26వతేదీ సాయంత్రం 6-15 లకు ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో జరుగుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ డి.ఎస్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ అధ్యక్షులు డా॥ బెజవాడ గోపాలరెడ్డి అభినందనోపన్యాసమిస్తారు. ఈసందర్భంలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అకాడమీ ప్రచురణలను ఆవిష్కరిస్తారు.

మానవుని మరో మణిరత్న కావ్య కృతి సమర్పణ కార్యక్రమం

ఈ కార్యక్రమానంతరం పరిషత్తు ఆవరణలో ఆచార్య ఎం. చెంచయ్య అధ్యక్షతన జరిగే సభలో శ్రీ బోయిభీమన్న రాసిన మానవుని మరో మణిరత్న అన్నకావ్యాన్ని కేంద్రమాచార ప్రచార శాఖామంత్రి శ్రీ జె. చొక్కారావు విజయవాడ గోపాలరెడ్డికి కృతి ఇస్తారు. డా॥ సి. నారాయణరెడ్డి కావ్యపరిచయం చేస్తారు. ఈ సందర్భంలో నాట్యాచార్య శ్రీ భాగవతుల రామకోటయ్య పర్యవేక్షణ క్రింద కుమారి వెంకటలక్ష్మి, కుమారిదోయఱుగుగళ, కుమారిమంగళ నర్తనవిలాసాలు కూచిపూడినృత్యాన్ని నయనమనోహరకృతి, గాయనం చేస్తారు.

బంగారము దొంగ వ్యాపారం

చాలాతగ్గిపోయిందని మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బంగారు దొడ్డలు ఉత్తర్వుఅమలు తర్వాత బంగారాన్ని మన దేశానికి దొంగచాటుగాతెచ్చే వ్యాపారచాలా తగ్గిపోయిందని ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి నేడు రాజ్యసభలో భూపేష్ గుప్త చేసిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ తెలిపారు.

ఇంతవరకు ప్రకటింపబడని నగలు మూటలలోనే ఎగుమతి అవుతున్నాయని ఆయన అన్నారు. ఇట్టివి ఈమధ్యనే పట్టుబడినాయన్నారు.

ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటాము

అధికార భాషల బిల్లుపై ప్రధాని నెహ్రూ ప్రకటన



హైద్రాబాద్-ఎ

శుక్రవారం ఏప్రిల్ 26

405.4 మీ (740 కిలో సైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-45- భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 గాంధీమార్గము 7-30 వేణువు: లయని విద్వాంసుడు 7-45 ఆంధ్రోని మాట్యూస్: వయొలిన్ 8-00ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు 8-30 టి.వి. విశ్వనాథన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే) 1-00 డి.తె. పట్టమ్మాళ్ ఎస్. శ్రీ రామశర్మ: వయొలిన్ పాల్గొట్ కుజుమణి: మృదంగం ఆర్. ఎస్. కృష్ణమూర్తి రావు: ఘటం, 1-30 ఆంధ్రోని మాట్యూస్: వయొలిన్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయవార్తలు 6-20 మరాటీ శ్రోతలకు 7-00 తె-వా 7-15 గాంధీ పథ్ (హిందీ), 7-30 హైద్రాబాద్ బి వలె 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం. 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడ నుండి రిలే), 9-45 మేరా బచ్చా నాటిక (హిందీ), 10-15 ఆంధ్రోని మాట్యూస్: వయొలిన్, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

39.42 మీ (8255 కిలో సైకిళ్లు)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 వి. సరస్వతి: వీణ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (మద్రాస్ నుండి రిలే), 7-45 హైద్రాబాదు ఎ వలె 9-15 ఆంగ్లంలో 9-30 హైద్రాబాద్ ఎ వలె, 9-45 టి.వి. విశ్వనాథన్, 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తి రంజని. (హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం 7-20 గాంధీ మార్గము, 7-30 డి. రామారావు: వేణువు, 8-00ఆం-వా, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 జి. ఎస్. జాలసుబ్రహ్మణ్యం, 1-30 భారతదేశము: వైనా భూతము రూపకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (మద్రాస్ నుండి రిలే), 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో, 9-30 స్వప్నములో రాణాప్రతాప్ నాటక రచన: పి. కోదండరామశాస్త్రి 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 10-35 ప్రసార సమాప్తి.

'V' చిహ్నాలు

మీ విజయ కాంక్షకు సంకేతం "V" చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే.

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

స. పౌ. సం. శా. ఆం. ప్ర.

దేశరక్షణ సందేశంతో

రెండు నాటికలు

సరిహద్దు సమరం

అగ్గిగుండెలు

రవీంద్రభారతిలో

ఇండియన్ నేషనల్ థియేటర్చే

(27-4-1963) న సాయంత్రం 7 గంటలకు

ప్రదర్శన

టిక్కెట్లు:- రు. 2, రు. 1 మాత్రం.

వసూలైన మొత్తం దేశరక్షణ నిధికి యివ్వబడును.

టిక్కెట్లు సమాచార కేంద్రం (సమాచార పౌర సంబంధాల శాఖ, ముకరంజాహిల్స్, హైద్రాబాదు) వద్ద లభించును.

దళపతుల శిక్షణ శిబిరం

దేవరకద్ర సమితిచే నిర్వహణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24

దేవరకద్ర పంచాయతీ సమితిచే గతవారంలో యేర్పాటు చేయబడ్డ దళపతుల శిక్షణ శిబిరానికి మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టరు శ్రీ ఎ. దస్తగిరి ఖురేషి ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరం 7 రోజుల పాటు నిర్వహించబడినది.

జిల్లా కలెక్టరు శ్రీ దస్తగిరి ఖురేషి తమ ప్రసంగంలో గ్రామీణ బాలబాలికలు దళాల ప్రాముఖ్యాన్ని వివరించి. శిక్షణ శిబిరాలలో పొందిన అనుభవాలను పురస్కరించుకొని తద్వారా గ్రామీణులను చైతన్యవంతులను చేయుటకు గ్రామాలలో కృషిచేయ వలసిందని దళపతులకు హితవుచెప్పారు. ఈ శిబిరంలో 72 మంది (దళపతులు). అధ్యక్షులు, మహిళా మండలుల సభ్యురాండ్రు), శిక్షణ పొందారు. వీరికి కార్మిక వ్యాసకుల విధులను గురించి వివరించబడినది. శిక్షణ శిబిరంలో జరిగిన సభకు స్థానిక సమితి అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహిస్తూ పురోగతిని సాధించిన ప్రగతిని ప్రస్తావించారు. సమష్టి ప్రయోజనాలను సాధించే నిమిత్తం సమితిచే అమలుకుతీసుకోబడ్డ అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజలు అత్యంతాసక్తితో తోడ్పడుటన్నారన్నారాయన. జిల్లాలఅభివృద్ధిశాఖాధికారి శ్రీ డి. సేతురికుమార్ మాట్లాడుతూ శిబిరంలో దళపతులకు తగిన శిక్షణ తర్ఫీదు యివ్వబడినదన్నారు. సమగ్రవంతమైన డిఫెన్సు లేబర్ వ్యాసకులను ఏర్పాటు చేయుటకయి విధిగా కృషిచేయాలని దళపతులకు సర్పంచులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వందన సమర్పణ చేశారు.

(ఎ-ఎస్.ఎస్.)

దక్షిణ వియత్నాంకు అమెరికా నౌక పటాలం రాక

బాంగ్‌కాక్, ఏప్రిల్ 24

అమెరికాకు చెందిన ఏడు పటాలాన్ని తీసుకువెళ్తున్న నౌకలు దక్షిణ వియత్నాం రేవుకు చేరుకొంటున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

సియామ్‌లోనికి ఈ నౌకలు ప్రవేశిస్తాయో లేదో తెలియరాలేదని అయితే వారు యిప్పుడు "ఆ ప్రాంతములో" ఉన్నారనీ ఆ వర్గాలు తెల్పుతున్నాయి.

గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (మద్రాస్ నుండి రిలే), 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో, 9-30 స్వప్నములో రాణాప్రతాప్ నాటక రచన: పి. కోదండరామశాస్త్రి 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 10-35 ప్రసార సమాప్తి.

అంతర్జాతీయ ప్రత్తి సలహా సంఘం

బెంగుళూరులో 22న సమావేశం

బెంగ్లూర్, ఏప్రిల్ 24

అంతర్జాతీయ ప్రత్తి సలహా సంఘం శాలుగాకు 22వ స్థిరపరి సమావేశం ఏప్రిల్ 29 నుంచి మే 2వ తేదీవరకు బెంగుళూరులో జరుగుతుంది.

ఈ సంఘంలో ఇండియాతో సహా 38 దేశాలకు సభ్యత్వముండన్నది. గతదటి సంవత్సరం వాషింగ్టన్‌లో జరిగిన 21వ ప్లీనరీ సమావేశంలో అమెరికన్ ప్రతినిధి డంకన్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

ప్రత్తిపంట దిగుమతి, వాడకం విషయాలలో ఆర్థిక ప్రయోజనాలున్న ప్రభుత్వాల సంఘం ఇది. ప్రత్తి సమస్యలను, ముఖ్యంగా అంతర్జాతీయ ప్రాధాన్యం గల సమస్యలను, పరిష్కరించు కోడానికి, పరస్పర సహకారం నెరపుకోడానికి ఉద్దేశించబడిన సంఘం.

కోహిరు గ్రామంలో కవిసమ్మేళనం

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ సందర్భంలో

మెదక్, ఏప్రిల్ 24

శ్రీ వివేకానందస్వామివారి శతజయంతిఉత్సవము కోహిరు నందు యీనెల 19 న భారీయెత్తున జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. బాగారెడ్డి అధ్యక్షత వహించి శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ఆవిష్కరించిరి. శ్రీ రామనాథశర్మ (తెలుగుపండితులు) వైదికప్రార్థనతో సభ ప్రారంభమైనది. అహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ పి. నరసింహారెడ్డి (సమితి ప్రసిడెంట్) ఆహ్వాన పత్రమును సమర్పించిరి. శ్రీ ఎం. యస్. కోటేశ్వరన్ రిటైర్డు ప్రిన్సిపాల్ మహబూబ్ కాలేజిగారు సమావేశమును ప్రారంభించిరి. ఉత్సవము జయప్రదము కావలెనని కోరుతు శ్రీ జాకీర్ హుస్సేన్ (ఉపరాష్ట్రపతి) శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు, శ్రీ దివాకర్ల వేంకటావధాని శ్రీ కె. యం. మున్షీగార్లు సందేశములు పంపిరి. వాటిని శ్రీ బి. నారాయణ రెడ్డి సభలోచదివి వినిపించిరి. హిందీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణదత్తు న్యూసైన్సు కళాశాల ఉపన్యాసకులు శ్రీ అరిపిరాల విశ్వం ప్రభృతులు ఉపన్యసించిరి. ఉత్సవసంఘమువారు రూ 101 లు శ్రీ వివేకానందస్వామి స్మారకనిధికి సమర్పించిరి. స్థానిక ఉన్నతపాఠశాల గ్రంథాలయమునకు శ్రీ స్వామి వివేకానంద సంపూర్ణ గ్రంథావళి సంపుటములను సమర్పించిరి. ఏ తత్సందర్భమున జరిగినవ్యాసరచనా, వక్తృత్వ బాలబాలికల పోటీల బహుమతులను శ్రీ బోయి భీమన్న అందచేశారు. తదనంతరము జరిగిన కవిసమ్మేళనమునకు శ్రీ బోయి భీమన్న అధ్యక్షత వహించగా సర్వశ్రీ అరిపిరాల విశ్వం, ఉత్పల సత్యనారాయణాచార్య, మురళీధర్, ఎం. రంగకృష్ణమాచార్యులు తమ కవితా గానముచే సమావేశమును ఆనందడోలికలలోనోలలాడించిరి. చేబి శాంత నృత్యప్రదర్శనలనిచ్చి సభాసదులను రంజింపజేసెను. శ్రీ జి. విజయకుమార్ రెడ్డి వందన సమర్పణచే సమావేశము ముగిసెను.

కల్తీపాలు అమ్మిన యిద్దరికి జరిమానాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 24

బైరతాబాదుకు చెందిన పాల వర్తకులు క్వాసిర్, యాహ్యా అనే యిద్దరిపై కల్తీపాలను అమ్మినట్లు పెట్టబడ్డ కేసును నగర 6వ మేజస్ట్రేట్ శ్రీ వి. రామచంద్రసింగ్ నిన్న విచారించి విడివిడిగా రూ. 120లు జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పారు. ఆహార శాఖ యిన్స్పెక్టర్ శ్రీ విఠల్‌దాసు కల్తీ ఆహార వస్తువుల నిరోధ చట్టం క్రింద యీ యిద్దరిపై కేసు పెట్టారు.

(ఎ.ఎస్.ఎస్.)

అడిక్ మెట్ మహాత్మాగాంధి గ్రంథాలయ నూతనపాలకవర్గం

హైద్రాబాదు, ఏప్రిల్ 24

అడిక్ మెట్‌లోని అభ్యుదయ యువకసమితి, మహాత్మాగాంధి గ్రంథాలయ వార్షిక సర్వసభ్య సమావేశము శ్రీ జి. సత్యయ్య అధ్యక్షతన గ్రంథాలయ అవరణలో జరిగినది. 1963-64 సంవత్సర పాలకవర్గమునకు ఈ క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:- శ్రీ యు. యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీ బి. యాదగిరి కార్యదర్శి బి. శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి మాస్టర్ శ్రీ జి. ఎల్లం, గ్రంథాలయ రేడియో సంచాలకుడు జి. కృష్ణ సలహాయమండలి:- శ్రీ పి. నర్సింహా, శ్రీ డి. అంగద్‌కుమార్ మరియు శ్రీ పి. లక్ష్మీనారాయణ, శ్రీ సంఘంగార్లు.

తరువాత మాజీ కార్యదర్శి శ్రీ సంఘం రాములు వందనసమర్పణతో నాటి కార్యక్రమము ముగిసినది.

విద్య-ఆరోగ్య రంగాలలో అభివృద్ధి

ఎట్టి పరిస్థితులలోనైనా నిర్లక్ష్యం చేయరాదని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అత్యవసర పరిస్థితివల్ల ఏర్పడుతున్న ఒత్తిడిల కారణముగా విద్యా, ఆరోగ్య రంగాలలోని పనికి భంగంకలుగబోదన్న ఆశాభావాన్ని ప్రధాని నెహ్రూ నేడు వ్యక్తం చేశారు.

ఇక్కడ ప్రముఖ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయ నూతన భవనానికి లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవముచేస్తూ అత్యవసర పరిస్థితి వల్ల ఎట్టి అవసరాలు యేర్పడినాసరే విద్యా, ఆరోగ్య కార్యక్రమాల నిర్లక్ష్యం చేయరాదని తమ అభిప్రాయమన్నారు. "విద్యా ఆరోగ్యం రెండూ చాలా ప్రధానమైనవి. ఈరెండు రంగాలలో వీలయినంత త్వరగా అభివృద్ధిని సాధించాలి. ఆర్థిక తదితర రంగాలలో అభివృద్ధికి మూలాలివే. అందువల్లమన దేశములో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈ కార్యక్రమాలకు భంగము వాటిల్లరాదని నేను కోరుతున్నాను". అని ప్రధాని నుడివారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ తొలుత ప్రధానిని ఆహ్వానిస్తూ దేశరక్షణకు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆరోగ్యమే ప్రధాన ఆవశ్యకత అన్న సత్యాన్ని మనదేశంలో మరచిపోతున్నట్టున్నదన్నారు. భారతదేశం ప్రపంచ ఆరోగ్య సంస్థతో తొలినుండే సంబంధముకల్గి ఉన్నది. ఈ సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ కార్యాలయం ఢిల్లీలోనే పెట్టబడినది. ఇది స్థాపించబడి పధ్నాలుగు సంవత్సరాలయినది. ఇంద్రప్రస్థ ఎస్టేటులో సెంట్రల్ పబ్లికువర్క్స్ శాఖ ఐదు అంతస్తుల ఎయిర్ కండిషండ్ భవనాన్ని ఈ కార్యాలయానికయి నిర్మించినది. ఈ భవనాన్ని ప్రారంభించుటకు తాము సంతోషిస్తున్నామని ప్రధాని నెహ్రూ అన్నారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ల సర్టిఫికెట్టు పరీక్ష

హైద్రాబాద్, ఏప్రిల్ 24

1963 జూన్-జూలైలో జరిగే శానిటరీ ఇన్స్పెక్టర్ల సర్టిఫికెట్ (వ్రాత) పరీక్ష (2వ భాగం) హైదరాబాద్ క్రింద పేర్కొనబడింది:-

సోమవారం 24-6-1963 ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు శానిటేషన్, హైజీన్, మంగళవారం 25-6-1963 ఉ॥ పది నుండి ప॥ ఒంటిగంటవరకు ప్రివెంటివ్ మెడిసిన్ వాక్సినేషన్‌తో సహా ప్రథమ చికిత్స, బుధవారం 26-6-1963 ఉ॥ పది నుండి పగలు॥ ఒంటిగంటవరకు వ్రణరోగ్య పరిపాలన, ముఖ్యగణాంకములతో సహా.

మౌఖిక, ప్రాక్టికల్ పరీక్షకు సంబంధించిన సైంటిఫిక్ ఈ లోపలనే ప్రకటించబడుతుంది. అన్ని సబ్జెక్టులలో వ్రాత మౌఖిక పరీక్షలు హైదరాబాదులో ఉస్మానియా వైద్యకళాశాలలోను, విశాఖపట్నంలో ఆంధ్ర వైద్యకళాశాలలోను, గుంటూరులో, గుంటూరు వైద్యకళాశాలలోను జరుగుతాయి. పరీక్షలు జరగడానికి మూడు రోజుల ముందు వైద్యకళాశాలలోని సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ శాఖ నోటీసు బోర్డుపైన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు వేయబడుతాయి.

ఆంధ్రప్రాంతంలో పరీక్షకు కూర్చొను అభ్యర్థులకు పూర్తి పరీక్షకు రు. 30/- లు కానీ, లేక వారు కూర్చొనదలచిన ప్రతి సబ్జెక్టుకూ రు. 10/-లు ఫీజు చెల్లించాలి.

తెలంగాణా ప్రాంతంలో పరీక్షకు కూర్చొను అభ్యర్థులు పూర్తి పరీక్షకు గానీ లేక వారు కూర్చొనదలిచిన ఒక సబ్జెక్టుకుగాని రు. 8-58 ల ఫీజు చెల్లించాలి. ఒకసారి చెల్లించిన పరీక్ష ఫీజు ఏ సందర్భములో కూడా తిరిగి ఇవ్వడంగాని లేక వచ్చే పరీక్షకు జమకట్టుకోవడంగాని జరగదని అభ్యర్థులకు తెలియ జేయడమవుతున్నది.

పరీక్ష ఫీజును ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ట్రెజరీలలో చెనిలోనైనా "XXVI"- మెడికల్ - తె. మిసిలేనియస్" పద్దుక్రింద జమకట్టాలి. ఆ రసీదును పరీక్షకు హాజరవడానికి పెట్టుకునే దరఖాస్తుతో జతపరచి పంపాలి. అభ్యర్థులు తాము హాజరు కావలచుకున్న కేంద్రానికి అంటే హైదరాబాదులో ఉస్మానియా వైద్యకళాశాల, విశాఖపట్నంలో ఆంధ్రవైద్యకళాశాల గుంటూరులో గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాలురకు 1963 మే 25వ తేదీలోపుగా ఈ దరఖాస్తులనుపంపాలి. ఆ తరువాత వచ్చే దరఖాస్తులు త్రోసిపుచ్చబడుతాయి.

గోవావిముక్తిఉద్యమ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 24

1960 సంవత్సరం ఆగస్టు 4వ తేదీనాడు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులో రాజకీయ బాధితుల పిల్లలకు విద్యా విషయక సౌకర్యాలు సమకూర్చే పథకాన్ని గోవా విముక్తి ఉద్యమబాధితులపిల్లలకుకూడావర్తింప చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశించింది.

1963 - 64 విద్యా సంవత్సరము నుండి ఈఉత్తర్వు అమలులోనికివస్తుంది.

అరబ్ రాజ్యాల ఫెడరేషన్ ప్రకటన పత్రం

సిరియా జాతీయ విప్లవ సమితి ధ్రువీకరణ

లండన్, ఏప్రిల్ 24

ఈజిప్టు, సిరియా, ఇరాకులతో అరబ్ ఫెడరల్ స్టేట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన పత్రాన్ని ఇతర అనుబంధ పత్రాలను సిరియా జాతీయ విప్లవ సమితి ధ్రువీకరించింది.

వీనిని తొలుత సిరియా మంత్రిమండలి ఆమోదించింది. బైరూట్‌లో గత ఆదివారం సంతకం చేయబడిన ప్రకటన పత్రాన్ని అనుసరించి ఈ మూడు రాజ్యాలు విదేశాంగ రాజకీయ సైనిక ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాలలో ఏక విధానాన్ని అనుసరించగలవు. —

ముడినూనెపై రాయల్టీ రేటు

అస్సాంకు ఇచ్చిన అవార్డు

మిగతా ప్రాంతాలకు వర్తింప చేయవచ్చని మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అస్సాం ప్రభుత్వానికి ఆరాష్ట్రంలో లభించే ముడినూనెపై ఇచ్చేరాయల్టీ రేటును నిర్ణయించే అవార్డు అఖిల భారత ప్రాతిపదికపై ఇతర రాష్ట్రాలకుకూడావర్తింపచేయవచ్చని గనులు ఇంధన తైల శాఖామంత్రి కె. డి. మాలవీయ నేడు లోకసభలో తెలిపారు.

నూనె అన్వేషణకై కొత్త ఇచ్చే నిబంధనలను సవరించుటకు ప్రభుత్వం తగు చర్యల తీసుకుంటున్నదని పి.ఆర్. చక్రవర్తికి మాలవీయ తెలిపారు. అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుత రాయల్టీ రేటును సవరించడానికి అడ్డంకి ఏదీ లేదన్నారు.

షామీర్ పేటప్రాంతంలో తుపాకికాల్పుల అభ్యాసం

హైద్రాబాదు, ఏప్రిల్ 24

హైద్రాబాదు జిల్లా, మేడ్చెల్ తాలూకాలోని షామీర్ పేట రేంజిలో భారత సైనికదళం 1963 ఏప్రిల్ 30వ తేదీ ఉదయం 8 గంటలకు తుపాకికాల్పుల అభ్యాసం చేస్తుంది. ఏయే గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంటుందో ఇంకా ధ్రువపరచబడలేదు.

కాల్పులు జరిగే వేళల్లో ప్రమాద ప్రాంతంలోకి మనుష్యులు కానీ, పశువులు కానీ ప్రవేశించరూడదు. రేంజిలో సైనికాధికారులు ఉపయోగించు వస్తు పరికరాలు మున్నగు వాటిని యెవ్వరూ కూడా తాకకూడదు. పేర్లలుకూడా వున్న సెల్సు కనిపించినట్లయితే వాటి జోలికి పోరాదు. వాటిని తాకరాదుకూడా. ఆ విషయాన్ని వెంటనే గ్రామాధికారులకు తెలియ పరచేటట్లయితే వారు సంబంధించిన పోలీసు స్టేషనుకు ఈ సమాచారం అందజేస్తారు. ప్రేలని గుండ్లు చాలా ప్రమాదకరమయినవి. వాటిని ఏమాత్రం చేతితో పట్టుకున్నా అవి ప్రేలి ప్రాణానికి హాని కలిగించవచ్చు.

తుపాకి కాల్పుల అభ్యాసం ఫలితముగా ఆస్తి పాస్తులకు కానీ వ్యక్తులకు కానీ నష్టం కలిగినట్లయితే నష్టపరిహారం కొరకు రిటెన్యూ ఆఫీసరుకు దరఖాస్తులు పెట్టుకోవాలి. తుపాకి కాల్పుల అభ్యాసంచేస్తున్న సైనికాధికారుల వెంట పురడానికి ఈరిటెన్యూ ఆఫీసరు డిప్యూట్ చేయ బడతారు. నష్టం కలిగిన వారం రోజుల లోగా దరఖాస్తులను దాఖలు చేయాలి. ఆ తర్వాత వచ్చేదరఖాస్తులు అంగీకరించబడవు.

సరిహద్దురేఖపైన వున్నగ్రామాలు: 1. ఉప్పరపల్లి, 2. బొంరాసుపేట. 3. పోన్నాల్. 4. కేశవపూరు, 5. అంకిరెడ్డిపల్లి. 6. గండి నరసంపల్లి, 7. జాజాగూడ, 8. అద్రసపల్లి, 9. యద్గర్‌పల్లి, 10. తమ్మాయిపల్లి.

షేక్స్‌పియర్ చతుర్థ శతాబ్ద్యుత్సవాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 24

షేక్స్‌పియర్‌పై వ్రాసిన పుస్తకాలు, ఆయన గురించి జరిగిన చర్చా పరంపరలు మరే సాహితీవేత్త గురించి జరుగలేదేమోనని సమాచారశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడ అన్నారు.

విలియం షేక్స్‌పియర్ చతుర్థ శతాబ్ద్యుత్సవాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు డైరెక్టర్ డాక్టర్ బి.యం. లాట్ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

షేక్స్‌పియర్ మాకెంతటివాడో మీరూ అంతటివారే. నిజంచెప్పాలంటే మాకన్న ఎక్కువగా మీవారే అన్నారు శ్రీ లాట్.

అంతకుముందు ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ లక్ష్మీకాంత మోహన్ షేక్స్‌పియర్ గూర్చి మాట్లాడారు. శ్రీ పి. వి. రామారావు కృతజ్ఞతలు తెల్పారు.

పూనాలో ఎక్కువ శక్తిమంతమైన ట్రాన్స్‌మిటర్ యేర్పాటు

బొంబాయి, ఏప్రిల్ 24

పూనాలోని ఆకాశవాణి కేంద్రం ప్రసారంచేసే కార్యక్రమాలను చక్కగా గ్రహించటానికిగాను అధికశక్తిమంతమైన రెండు ట్రాన్స్‌మిటర్లను, ఒకటి పూనాలోను రెండవది సాంగ్లీలోను యేర్పాటు చేస్తున్నారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ బి. పి. భట్ అధ్యక్షత క్రింద ఇక్కడ జరిగిన బొంబాయిలోని ఆకాశవాణి కేంద్ర తాలూకు కార్యక్రమ సలహా సంఘ సమావేశంలో ఈ విషయం వెల్లడించబడింది.

జాతి సమైక్యతకు దోహదం చేయటానికి "అంతర్ భారతి" కార్యక్రమాలను తిరిగి ఆరంభించాలని ఈ సంఘం సిఫారసు చేసింది. వివిధ భాషలవారు చర్చలు జరిపే కార్యక్రమాలను "అంతర్ భారతి" అంటున్నారు.

రేపు సా॥ 2—30 కు

గొప్ప విడుదల

అంజలీ ప్రొడక్షన్స్:

స్వర్ణమంజరి

(తెలుగులో క్రొత్త ప్రింటు)

తా: అంజలి, నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి.

కమల్ - ఛాదర్ ఘాట్

ఆటలు: 2-30, 6-00, 9-30

4వ వారం

బసంత్ · నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

లలితం లావణ్యం అభినయ సారం...

లవకుశ

సంపూర్ణ కలర్ చిత్రం

నిర్మాత: ఎ.శేషగిరిరెడ్డి · సి.పుల్లయ్య · సి.యస్.రావు

ప్రతిరోజూ 3 ఆటలు.... 2.గం., 6.గం., 9.45గం.

సాధ్యపడని వ్యాధులచే శక్తివిహీనులైన స్త్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే 24 గంటలలో తమ నశించిన శరీరము తిరిగి తమ పూర్వోన్నత శరీరము సంతరించుకొనవలెనన్న

డాక్టర్ రానా

(GOVT. REGD)

స్త్రీ పురుషుల రహస్య రోగాలను కుదుర్చుటలో డా॥ రానా సిద్ధహస్తులు ముందుగానే ముగిలితనము తెచ్చిపెట్టుకోకండి డా॥ రానా గారితో కలసి సంప్రదించి సంతృప్తి ఆరోగ్యము పొందండి. ఏ కారణమువల్ల వచ్చినా సరే నపుంసకత్వానికి ప్రత్యేకగ్యారంటీ చికిత్స పొందండి. వీర్యస్థలనము ఆపుశక్తి పొందండి. (స్థలనము నిద్రాస్థలనము, గనేరియా, సిఫిలిస్, నరముల బలహీనత, పైల్స్ ఒక వారములో నివారణ) ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రానా సునాయాసముగా నివారించగలరు. లుకేరియా పీచ్చి నయం చేయగలరు. గుటుంబ నియంత్రణ మొదలగు విషయాలలో అత్యుత్తమైన వైద్య సలహా ఇవ్వగలరు.

షరా: చికిత్సా విషయములు అతిరహస్యముగా ఉంచబడును. నరముల బలహీనతకు మందులతోపాటు విద్యుత్ యంత్రాలతో కూడా చికిత్స జరుగుతుంది. ఈ చికిత్స తక్షణమే గుణమిస్తుంది.

సంప్రదించు వేళలు:

ఉదయం: 8 గం॥ నుండి 1 వరకు

సాయంత్రం: 4గం॥ నుండి 8-30 వరకు

రానా మెడికల్ హాల్

వై.ఎం.సి.ఏ. బస్‌స్టాండు ఎదుట

నారాయణగూడా, హైద్రాబాద్

(ఆం. ప్ర)

4వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్ట్‌మన్ కలర్)



ప్రభాత్ అలంకార్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు స్టేట్—బారంగాడ్

—విజయ రిలీజ్.

హైద్రాబాద్ కు రాదలచియున్నారా!

అయితే యింతకంటే మంచివసతి పొందలేరు

మెట్రో

భోజన, వసతి గృహం

సుంజూ క్యాటరర్స్

అనుభవమైన మేనేజ్‌మెంటు నిర్వహణలో గలది.

- శాకాహార మరియు మాంసాహారములు మీరు నచ్చిన విధంగా తయారు చేయబడును.
- కేంద్ర మధ్యన బ్యాంగులు, స్టేషన్, బజారుకు అతిసమీపమున గలదు.
- అన్యున్నత సౌకర్యమునకు కొద్ది పర్‌కండిషన్ గదులు గలవు.
- అనునాశనముగా సరసమైన ధరలు.

టెలిఫోన్: ఫోన్స్: 41849, 42180. హైద్రాబాద్ (ఆం-ప్ర)

నేటి రాత్రి నేటి రాత్రి

సింధూర్ ఫిల్మ్స్ సమర్పించు:

ఎవరు దొంగ?

మీ అభిమాన అందాలరాణి బి. సరోజాదేవిని చూడండి

ఉదయకుమార్, వీరప్ప మొదలగువారు గలరు.

సాగర్ టాకీస్ - హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఉదయ విడుదల

గృహలక్ష్మి

అత్యద్భుత సాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు 3-30, 6-30, 9-30.

అజంతా- సికిందరాబాద్

ఆటలు 6-30, 9-30

నిర్మాత ఎస్ ఎస్ వాసన్

దర్శకత్వం కిషోర్ సాహు

సంభాషణలు

పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు సంగీతం

షకీల్ రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా నడుస్తున్నది.

రేపు 2-30 నుండి

గొప్ప విడుదల

కళాప్రపూర్ణ థియేటర్స్:

ఇరుగు పొరుగు

దా: ఎన్. టి. రామారావు, జానకి, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి.

జగత్

హైదరాబాద్, సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-15, 9-30.

అద్భుతమైన 6వ సంయుక్త వారం



నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

దా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, ఇ. వి. సరోజ, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, సూర్యకాంతం.

దీపక్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.

రేపు మ॥ 12-30 కు గొప్ప విడుదల

నవకేతన్ సమర్పించు:

తేరేఘర్కే సామ్నే

రచన, దర్శకత్వం: విజయానంద్. నిర్మాత: దేవానంద్ సంగీతం: ఎస్. డి. బర్మన్.

దా: దేవానంద్, నూతన్, ప్రవీణ్ చౌదరి, రషీద్ ఖాన్, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.

లిబర్టీ బషీర్‌బాగ్ ప్రకాశ్ ముగల్ ఘాట్ మనోహర్ సికింద్రాబాద్

మూడు థియేటర్లలో నేడు ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయముల యందు అడ్వాన్సు బుకింగ్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—శ్రీబాలాజీ పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)

ప్యారారంలో హత్య

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఆదోల్, ఏప్రిలు 24

ఆదోలు తాలూకాలోని ప్యారారము అను గ్రామములో ఈనెల 17వ తేదీన లక్ష్మయ్య అనువ్యక్తిని హత్య చేసినట్లు తెలుస్తున్నది. నరసయ్యఅను యువకుని భార్యతో లక్ష్మయ్య చాలా రోజులను డి అక్రమ సంబంధముకలిగి ఉండినట్లు తెలుస్తున్నది. నరసయ్య ఇట్లా లేనిసమయంలో లక్ష్మయ్య ప్రవేశించి, నరసయ్యభార్యతో సరుసల్లాపాలు జరుపుచున్న సమయంలో నరుసయ్యవచ్చి ఆ దృశ్యాన్ని చూచి భరిచలేక, ఉద్రేకపూరితుడై సమీపములోఉన్న రోకలితో లక్ష్మయ్యను గొట్టినాడట. దెబ్బ బలంగా తాకడం వలిత గా లక్ష్మయ్య వెంటనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది. అల్లాదుర్గం పోలీసులు పంచనామజరిపి అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

అలిసబ్రి షాంఘై ప్రయాణం

శుక్రవారంనాడు ఢిల్లీకి రాక

పెకింగ్, ఏప్రిల్ 24

ఐక్యఅరబ్ రిపబ్లికు మ త్రిమండలి అధ్యక్షులు విగ్‌కమాండర్ అలిసబ్రి చైనాలోని పెద్ద పట్టణం షాంఘైను చూచుటకు నేడు ఇక్కడిను డి విమానములో వెళ్ళారు. అక్కడ చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్‌మెన్ మావోసేటుంగ్‌ను కలువగలరు. అలిసబ్రి రేపు చైనానుండి బయలుదేరుతారు. వీరు శుక్రవారం భారతదేశానికివచ్చి అదేరోజు తమదేశానికి బయలుదేరుతారు. అలిసబ్రివెంట షాంఘైకు చైనా ప్రధాని చౌఎన్‌లేగూడా వెళ్లాడు.

రాష్ట్రఉద్యోగుల రిటైర్‌మెంటు వయస్సు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

రాష్ట్రప్రభుత్వాలఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 58కి పెంచువిషయమై కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలకు ఆదేశాన్ని ఇవ్వబోవడంలేదని నేడు లోకసభలో హోంమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి స్పష్టంచేశారు. ఎస్.ఎస్. బెనర్జీ పేనన ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో రెండు సార్లు ఈ విషయాన్ని తాముచర్చించామని వారికి కేంద్రప్రభుత్వ అభిప్రాయమేమిటో తెలుసని శ్రీ శాస్త్రి సూచించారు. రాష్ట్రప్రభుత్వాలకు ఉద్యోగ రిటైర్‌మెంట్ హెచ్చించే విషయమై స్వేచ్ఛ ఉన్నదని చెప్పారు. యశ్‌పాల్ సింగ్ వేసిన ప్రశ్నకుసమాధానమిస్తూ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయఃపరిమితిని హెచ్చించడానికి అఖిలభారత సర్వీస్ రూల్సును సవరిస్తూ రాను న్న పదిరోజులలో ప్రభుత్వం ఉత్తర్వును జారీ చేస్తుందని హోంమంత్రి తెలిపారు.

డి.సి.శర్మ అడుగగా, సర్వీస్ నిబంధనలకు ప్రభుత్వం చేయబోయే సవరణలవల్ల అధికారుల ఉద్యోగపరిమితి 55వ డ్ల వయస్సు తర్వాత 58 వ డ్ల స్వచ్ఛందంగా పెరగబోదని వారి సర్వీసు గుణగణాలు సమర్థత ఆరోగ్య పరిస్థితిని పరిశీలనకు తీసుకొనే సర్వీసు కాలం హెచ్చి పబడుతుందని హోంమంత్రి వివరించారు.

తగు సమర్థత యోగ్యత లేనివారు 55 వ వత్సరాలతర్వాత ఉద్యోగంలో ఉండటాన్ని ప్రభుత్వం వాంఛించబోవడంలేదని గూడా టి. కె. చౌదరి వేసిన ప్రశ్నకు హోంమంత్రి సమాధానమిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలు తీర్పు కారాదని చౌఎన్‌లై వ్యాఖ్య

పెకింగ్, ఏప్రిల్ 24

చైనా-భారత సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనలను "తీర్పు"గా వీటిని రూపొందిచిన ఆరు ఆసియా ఆఫ్రికా దేశాలు "తీర్పరులు"గా తన ప్రభుత్వం అంగీకరించజాలదని చైనా ప్రధాని చౌఎన్‌లై గత రాత్రి ఇక్కడ స్పష్టపరిచారు.

ఈజిప్టు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రెసిడెంటు అలీసాబ్రి గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ చైనా వైఖరి యథాతథమేనని ఆయన గట్టిగా చెప్పారు.

అలీసాబ్రి ఇక్కడ నాలుగురోజుల పాటు ఉన్నారు. సరిహద్దు వివాదము గురించి చౌఎన్‌లైతో ఆయన చర్చలు జరిపారు.

కొలంబో ప్రతిపాదనలను రూపొందించిన ఆరు దేశాలలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ కూడా ఒక దేశమన్న విషయం పాఠకులకు విదితమే.

ఇండియా అట్టి ప్రతిపాదనలను, సృష్టికరణలను యథాతథంగా అంగీకరించిన విషయం కూడా పాఠకులకు విదితమే. చైనా కూడా యథాతథంగా వాటిని ఆమోదించేవరకు ఎట్టి చర్చలు ప్రారంభం కాజాలవని ఇండియా స్పష్టంచేసింది.

అయితే చైనా ప్రత్యక్ష చర్చలు జరపాలన్న ప్రాతిపదికపైనే ఇండియా ఆ ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించి, రెండు ముఖ్యమైన అంశాలపై వివరణలు చేయవలసినదిగా భల్లూకపుపట్టు వహించింది.

సంప్రదింపులకు అనువైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు చేయదగ్గ ప్రయత్నాలన్నీ చైనా చేసిందనీ చౌఎన్‌లై పలికాడు.

"చైనా-ఇండియా దేశాలు సమావేశమై కొలంబో ప్రతిపాదనలపై చేసిన వేర్వేరు వివరణలను చర్చిద్దాం, సంప్రదింపులకు మరతులు పెట్టరాదన్నదే మా వైఖరి" అని చౌ అన్నాడు.

చుంగ్‌హ్వా పాఠశాల ఆస్తి

భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు ఆక్షేపణ

హాంకాంగ్, ఏప్రిల్ 24

భారతదేశంలోని చుంగ్‌హ్వా పాఠశాల ఆస్తిని అక్రమంగా స్వాధీనపరచుకున్నారని భారతప్రభుత్వానికి చైనా విదేశాంగమంత్రిగారు ఆక్షేపణను తెలిపినటుల నవచైనా వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఈ ఆక్షేపణ పత్రం పెకింగ్ లోని భారత దౌత్య కార్యాలయానికి అందచేయబడినది. ఈ పత్రంలో భారత ప్రభుత్వం స్కూలుఆస్తిని భారతదేశంలోని చాంగ్‌కైషేకవర్గాలకు స్వాధీనంచేసిన చైనా ప్రభుత్వం తగుచర్య తీసుకోడానికి అధికారాన్ని కల్గిఉన్నదని తెలుపబడినదట.

ఎస్. ఎస్. నాయుడు స్మారకఫుట్‌బాల్ టోర్నమెంటు

రాజమండ్రి, ఏప్రిల్ 24

డాక్టర్ సుకర స్వామి నాయుడు మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో కళింగ ట్యూబ్స్ కటక్ జట్టును 3-0 గోల్సుతో ఓడించి నిన్న సిటీ కళాశాల పాత విద్యార్థుల జట్టు ఫైనల్‌కు వచ్చింది. ఆట రెండవ భాగంలోనే సిటీ కళాశాల పాతవిద్యార్థుల జట్టు అన్ని గోల్సు సాధించుకున్నది. ఆట తొలి అర్థభాగములో కళింగ ట్యూబ్స్ జట్టు హైదరాబాద్ జట్టు దాడికి నిలచి యెదుర్కొన్నది. హైదరాబాద్ జట్టులోని ఫార్వర్డులు ఆట రెండవ భాగములో పైచేయి అయినారు. లెఫ్ట్ ఇన్ రషీద్, సెంటర్ ఫార్వర్డు కాత్‌రాజ్, ఖలీల్ హైదరాబాద్ టీముకు గోల్సు సాధించిపెట్టారు.

ఎల్లారెడ్డిపేటలో దళపతులకు పునశ్చరణ శిక్షణ

కరీంనగర్, ఏప్రిల్ 24

నిర్మల్ పంచాయతి సమితి బ్లాకులోని ఎల్లారెడ్డిపేటలో గ్రామీణఅత్యవసర కమిటీల అధ్యక్షుల, దళపతులు అందరికీ పునశ్చరణ శిక్షణ ఏప్రిల్ 12 నుండి 18 వరకు ఇవ్వనయినది.

పంచాయతిసమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి ఈశిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. చివరిరోజునప్రణాళికా లక్ష్యాలను, ఉద్దేశాలను బ్లాకు డెవలప్‌మెంటు అధికారి వివరించారు.

శాసన సభ్యులు శ్రీ కె. నరసింగరావు కూడా మాట్లాడారు

జాతీయ రక్షణ నిధికి రు. 1,06,657.84 న. పై. వసూలు అయినవని బి. డి. ఓ. తెలిపారు.

సింహళానికి 4 వేల టన్నుల పంచదార ఎగుమతి

లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఇండియా నాలుగువేల మెట్రిక్ టన్నుల పంచదారను సింహళానికి ఎగుమతి చేయనున్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ లోకసభలో నిన్న చెప్పారు.

పంచదార ఉత్పత్తి తగ్గుదల దృష్ట్యా, ప్రభుత్వం ఎగుమతి విధానాన్ని సవరించనున్నదా అనీ, దేశంలో వినియోగించుకోవలసిన దృష్ట్యా పంచదార ఎగుమతిని హెచ్చించడానికి ప్రయత్నించదా అని శ్రీ ఎస్. యస్. బెనర్జీ అడిగారు.

ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సమాధానం చెపుతూ, సింహళానికి పంచదార సరఫరా చేయడం అంటే ఎగుమతులను హెచ్చించడం కాదనీ, సింహళం పొరుగు దేశమనీ, స్వల్ప మొత్తం ఎగుమతి చేయవలసిందిగా అభ్యర్థించినదని అన్నారు.

"వచ్చే సంవత్సరపు పంట పరిస్థితి తెలిసేవరకూ మేము ఇంకా ఏమీ ఎగుమతి చేయము" అని పాటిల్ అన్నారు.

రాకపోకలు

ముఖ్యమంత్రి డా॥ యస్. సంజీవరెడ్డి మే 2 వ తేదీన ఉదయం 10 గం. లకు ని. లకు హైదరాబాద్‌నుంచి మద్రాసుకు విమాన లో బయలుదేరి వెళ్తారు. మరుసటిదినం రాజమండ్రి రాయవరం లకు వెళ్తారు. మే 4 వ తేదీన విజయవాడకువచ్చి, మద్రాసు మీదుగా మే 5 వ తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు.

ప్రణాళిక శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ఏప్రిల్ 25 వ తేదీన ఆదిలాబాదులో రక్షిత నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు. నిడదవోలును దర్శించి తరువాత ఏప్రిల్ 26 వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు. ప్రణాళిక శాఖ మంత్రి అదే రోజు రాత్రి కర్నూలుకు బయలుదేరి ఎమ్మిగనూరును వెళ్తారు. ఏప్రిల్ 28 వ తేదీన కడప, పెద్దనీడు, వీరపల్లి, రాయబోటీలను దర్శిస్తారు. ఏప్రిల్ 29 వ తేదీన నీలకంఠరావుపేట, ప్రొద్దుటూరు, చిన్నచెట్టిపల్లి ఊర్లను దర్శించి కర్నూలుమీదుగా ఏప్రిల్ 30 వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

నగర వార్తలు

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన నగరంలో కవి సమ్మేళనం

హైదరాబాదులో ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనం తిలక్ రోడ్డులో ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గం. 30 ని. లకు హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రచారశాఖ ఒక కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నది.

ఈ కవి సమ్మేళనానికి రేడియో, సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ, కరుణశ్రీ, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి, శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి, శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజు, శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి, శ్రీ గుర్రం జాషువా, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీశ్రీ (శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు), శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు ఈ కవి సమ్మేళనం పాల్గొంటారు.

మున్సిపల్ కార్పొరేషన్

విధించిన ఇంటి పన్ను సర్‌చార్జిపై రిట్ పిటిషన్ దాఖలుచేసే విషయము ఆలోచించేదుకు జంటనగరాల ఇంటి యజమానుల సంఘం సమావేశం 27వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు అబిడ్‌రోడ్‌లోని "వెంకట సదన్" లో జరుగుతుంది.

యునెస్కో సమావేశంలో అమృత్‌కౌర్ అనుసరించినవిధానం

ఏప్రిల్, 24

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో పురాతన దేవాలయాలు, ప్రార్థనా మందిరాల సంరక్షణ సమస్యపై "యునెస్కో" సమావేశంలో అధికార ఆదేశానికి వ్యతిరేకంగా వోటు చేసిన దుకు రాజకుమారి అమృత్‌కౌర్‌పట్ల ప్రభుత్వం అసంతృప్తిని వ్యక్తపరిచినదని విద్యాశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడు లోకసభలో చెప్పారు.

ఈ సమావేశానికి హాజరయిన ప్రతినిధివర్గం, స్మారకచిహ్నాల సంరక్షణకు సంబంధించి గయికొనే తీర్మానముపై జరిగిన వోటింగ్‌లో ప్రతినిధివర్గము పాల్గొనలేదా అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు మంత్రి పై సమాధానం చెప్పారు.

రాజకుమారి అమృత్‌కౌర్ ఈప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారని డాక్టర్ శ్రీ మాలి చెప్పారు.

ఆతీర్మానాన్ని బలపరచవలసినదిగా ప్రభుత్వం ఈ ప్రతినిధివర్గానికి తెలిపిందని మంత్రి చెప్పారు. కానీ ఆ మీటింగ్‌లో పాల్గొనలేదన్నారు.

ఆమె ప్రభుత్వాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తించినదనీ, అలాచేసిఉండవలసినది కాదనీ ప్రభుత్వం రాజకుమారికి తెలిపిందని శ్రీమాలి చెప్పారు.

ఇబ్రాహింపట్టణం పంచాయతిసమితి ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఇంతవరకు స్టేజి ఒక టవదళంలో ఉన్నటువంటి ఇబ్రాహింపట్టణం పంచాయతీ సమితి బ్లాకును రెండు పంచాయతీ సమితులుగా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఒకటి ఇబ్రాహింపట్టణం పంచాయతి సమితిబ్లాకు రెండవది మహేశ్వరం పంచాయతి సమితి బ్లాకు.

ఇబ్రాహింపట్టణం పంచాయతిసమితి బ్లాకు ఎన్నిక ఏప్రిల్ 19 వ తేదీన జరిగింది. సమితి అధ్యక్షుడుగా శ్రీ ఎస్. అనంతరెడ్డి యెన్నికయినారు. యాచారం గ్రామ సర్పంచు శ్రీ బి. కిష్టారెడ్డి రూడా ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జాసాని రాజిరెడ్డి సమితి సభ్యులుగా యెన్నికైనారు.

పశ్చిమబెంగాల్‌లో ఎం. ఎల్. సి. అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 24

పశ్చిమ బెంగాల్ శాసన సభ్యుడు శ్నేహాంశుఆచార్య గతరాత్రి కలకత్తాలోని వారి ఇంట భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేయబడినారు.

వీరు గత ఎన్నికలలో కలకత్తా ఈశాన్య నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా లోకసభకు కేంద్ర న్యాయ మంత్రి ఎ. కె. సేన్‌లో పోటీచేసి ఓడిపోయారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి ప్రకటి పబడిన తర్వాతఆచార్య ఆతని సహనుటి తమ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు.

రోషన్‌ఖానం కేసు:

శ్రీ రాంచంద్రసింగ్ బెయిలు దరఖాస్తు నిరాకరిస్తూ హైకోర్టులో తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 24

శ్రీమతి రోషన్ ఖానం అపహరణ కేసులో ప్రధాన నేరస్తుడుగా పేర్కొనబడ్డ రామచందర్ సింగ్ తరఫున ఆంధ్రప్రదేశ్ హాయికోర్టులో దాఖలు చేయబడ్డ బెయిలు పిటిషన్‌ను హాయికోర్టు వెకేషన్ బెంచి న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రి నేడు త్రోసిపుచ్చారు.

న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రి తమ తీర్పులో ప్రస్తుత పరిస్థితులలో నేరస్తుని బెయిలు మీద విడుదల చేయవలసిన కారణం కనపడటంలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తముచేశారు.

పిటిషనర్ రామచంద్రసింగ్ తరఫున కోర్టు (బెయిలుపిటిషన్ గురించి) లో యిరుపక్షాల ఆర్గ్యుమెంట్లు విన్నమీదట ముఖ్య సాక్షులు (వాజ్మాలాలు) సాక్ష్యాలు రికార్డు అయిన మీదట ఈ పిటిషన్‌ను పునరాలోచించవచ్చునని జస్టిస్ శ్రీ చంద్రశేఖర శాస్త్రి చెప్పారు.

పిటిషనర్ న్యాయవాది వాదం

రామచంద్రసింగ్ తరఫున కోర్టుకు హాజరైన న్యాయవాది షరీఫ్ మహ్మద్ తన ఆర్గ్యుమెంట్లలో తనకక్షిదారు అయిన రామచందర్‌సింగ్ 58 ఏండ్ల వయోవృద్ధుడని, దీని దృష్ట్యా శ్రీమతి (శ్రీమతి రోషన్ ఖానం) అపహరణ సంఘటనతో ఈయనకు సంబంధంలేదని భావించవలసి వున్నదన్నారు. గత నెల 13 వ తేదీ రాత్రి సుమారు 7-30 లకు కొందరువ్యక్తులు రోషన్‌ఖానను అపహరించినట్లు చెప్పబడుచున్నదని (మార్చి 14 వ తేదీ) రాత్రి సుమారు 1-30 లకు తన క్లయింటు రామచందర్‌సింగ్‌ను అతని నివాసములోనే అరెస్టు చేయటము జరిగిందని షరీఫ్ మహ్మద్ పేర్కొన్నారు. తన క్లయింటును బెయిలుమీద విడుదల చేయని విషయాన్ని ప్రస్తావించి రోషన్‌ఖానం అపహరణ కేసులోని ముగ్గురు సాక్షులు మాత్రము తమసాక్ష్యాలలో రామచందర్‌సింగ్ పేరును పేర్కొనటము జరిగిందని యీ సందర్భములో పిటిషనర్ (రామచందర్ సింగ్)కు వ్యతిరేకముగా సాక్ష్యాధారాలు ఏమీ లేవన్నారాయన. తమ క్లయింటును భయపెట్టి ఆయన పరువు ప్రతిష్ఠలపై దెబ్బ తీయుటకై కొందరు వ్యక్తులు యీస ఘటనకు వెనుక ఉండి కుట్రలు పన్నుతున్నారని శ్రీ షరీఫ్ మహ్మద్ తమఆర్గ్యుమెంట్లలో పేర్కొన్నారు. పోలీసులు యీ నేరమును 366వ సెక్షన్ కింద (కేసు) రిజిష్టరు చేశారని ఇది రుజువులయితే నేరస్తులకు కనీసం 10 సంవత్సరాలు శిక్షపడుతుందన్నారాయన.

ఈ సందర్భములో జస్టిస్ ఇది ఒక ప్రమాదమైన నేరమన్నారు. అడ్వొకేటు కూడా ఇది తీవ్రమైన నేరముగా పేర్కొంటూ తమ క్లయింటు ఈనేరం చేసినట్లు రూఢి అయితే అతనికి కనీస శిక్ష పడుతుందన్నారు. అయితే ఈ పరిస్థితి దేర్పడటానికి ముందు అమాయకుడుగా కనపడుతున్న అతనిని బెయిలు మీద విడుదల చేయాలన్నారాయన.

పబ్లికు ప్రాసిక్యూటరు ప్రతివాదం

పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ పద్మనాభరెడ్డి బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ చేసిన వాదనలో ఈపిటిషన్‌ను క్రింది కోర్టు సెషన్సుకోర్టు తోసిపుచ్చాయన్నారు. పిటిషనరుపలుకుబడి, డబ్బు అన్నిహంగులుగల వ్యక్తిగనుక అతడు ప్రాసిక్యూషన్‌లో పేర్కొనబడ్డ ముఖ్య సాక్షుల సాక్ష్యాలను (టాక్సీ డ్రైవరు, శ్రీమతి రోషన్‌ఖాన లతిరుగతిరిగే అవకాశమున్నదన్నారు. వీరిద్దరి సాక్ష్యాలు రికార్డు కావలసి ఉన్నవని చెప్పారు. ఈ కారణమున ఇతనికి బెయిలు ఇచ్చే విషయములో లోగడ ప్రాసిక్యూషన్‌వారు భయపడ్డారని యీ పరిస్థితులలో పిటిషనరుకు బెయిలు ఇవ్వకూడదన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన.

నేరస్తుడుగా పేర్కొనబడ్డ రామచందర్ సింగ్ తనహ గురించి సహాయముతో శ్రీమతి రోషన్‌ఖాను అనే ఒక ముగ్గురుబిడ్డలతల్లిని మోజ జూపి హెర్కెటుసమీపంలోని ఒకస్థలంనుండి యే విధంగా అపహరించి దీ శ్రీ పద్మనాభరెడ్డి వివరించారు, నేరస్తుడు తన యింటివద్ద టాక్సీడ్రయివరుగు వాదరూపాయలు యిచ్చిన విషయం రుజూ చేయగల ఆధారాలున్నవన్నారు. రెండవ టాక్సీడ్రయివరును గురించి ప్రస్తావించి శ్రీ అపహరణకేసులో సంబంధమున్న నేరస్తుడు జ్వాసిర్ మొయినుద్దీన్, సర్వార్ హుస్సేన్ తదితరులు 2 వ టాక్సీడ్రయివరు అపహరించబడ్డ శ్రీ (రోషన్ ఖానం)ని కారులో తీసుకు వెళ్ళడానికి నిరాకరించిన సమయంలో బాకుచూపించి దానిని కుళిపించారని బ్రాసిక్యూటర్ శ్రీ పద్మనాభరెడ్డి తెలిపారు.

న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రి బెయిల్ పిటిషన్‌ను త్రోసివేస్తూ శ్రీ అపహరణ కేసును విచారిస్తున్న మేజస్ట్రేట్ కేసులో ముఖ్యసాక్షులుగా పేర్కొనబడ్డ ఇద్దరి (టాక్సీడ్రయివరు శ్రీమతి రోషన్‌ఖాను) సాక్ష్యాలను రికార్డుచేసిన తర్వాత పిటిషనరు తన బెయిల్ పిటిషన్‌ను తిరిగి (కోర్టువారి శీలనకు) దాఖలుచేసుకోవచ్చునన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, ఏప్రిల్ 24

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలకులు బియ్యం	51-00 54-00
గుజ్జులు	55-00 56-00
నెం 19 నెంబర్లు	52-00 54-00
దొడ్డు బియ్యం	49-00 52-00
బసంగి	41-00 52-00
నానకరాలు	55-00 55-00
బంగారు తీగెలు	60-00 62-00
గొట్టె బియ్యం	48-00 46-00
24 నెంబర్లు	65-00 67-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	57-00 64-00
పాతసాంబర్లు	63-00 75-00
కుసుమ బియ్యం	54-00 59-00
పచ్చజొన్నలు	32-00 36-00
చట్టిజొన్నలు	28-00 33-00
తెల్లజొన్నలు	44-00 48-00
పసుపు	149-00 150-00
కందులు పెదవి	57-00 62-00
కందులు చిన్నవి	55-00 62-00
మినుములు	71-50 74-00
సెనగలు	42-50 43-30
పెసలు	42-00 46-00
ఉలవలు	29-00 32-00
బెల్లం	70-00 80-00
మిరపకాయలు	160-00 282-00
చింతపండు	50-00 85-00
ఉల్లిగడ్డ	14-00 18-50
యెల్లిగడ్డ	55-00 85-00
తెల్లనువ్వులు	98-00 101-00
ఆముదాలు	57-00 59-00
ధనియాలు	55-00 75-00
కుసుమలు	43-00 45-50
ఇలాతి పల్కు పెద్దది	92-00 96-00
ఇలాతిపల్కు-సం॥ 1కి	62-00 64-00
బన్సి గోధుమలు	60-00 70-00
శర్‌బతి గోధుమలు	50-00 57-00
కంది పప్పు పెద్దది	80-00 83-00
కంది పప్పు చిన్నది	74-00 00-00
సెనగ పప్పు	58-00 54-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 68-00
ఉల్కు నూనె 10కిలో	16-00 16-25
కల్లిపిండి	23-00 23-50
అనుములు	37-00 42-00
పత్తిగింజలు	

జోగిపేటలో దొంగతనాలు

రు. 6 వందలు విలువచేసే వస్తువుల అపహరణ

(మా విలేఖరి)

జోగిపేట, ఏప్రిల్ 24

జోగిపేటలో ఈనెల 20 వ తేదీన రాత్రి శ్రీ అవుసల శ్రీహరి దుకాణం నుండి ఒక తులంపైగా బంగారాన్ని, 15 తులాల వెండినీ, నాలుగు పొట్లాల డైమన్ రాళ్లు, పనిముట్లు, పెట్టెలోగల యితర వస్తువులు దొంగిలించారు. వీటి విలువఅరవందలరూపాయలుంటుందని అంచనా.

జోగిపేట పోలీసులు పంచనామా చేశారు. ఇంతవరకు ఆందోలు జోగిపేట పరిసర గ్రామాల్లో దొంగతనాలు జరిగినవి. ఇక్కడికి దగ్గరలో ఉన్న మొవులాలు అనే ప్రసిద్ధిగాంచిన నీరును దొంగలించారు. పట్టపగలు కూడా దొంగతనాలు జరుగుతూ ఉన్నాయి. ఇన్నిదొంగతనాలు ఇంతబట్టబయలుగా జరగడం జోగిపేట పోలీసుల అశ్రద్ధ, అసమర్థతే కారణమని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యగయికోవాలని కోరుతున్నారు.

బాలాసోర్ వద్ద విమాన ప్రమాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

నిన్న ఒరిస్సాలోని బాలాసోర్ వద్ద జరిగిన విమానప్రమాదంలో పైలెట్ ఆఫీసరు జి.సి. సింగ్ చనిపోయారు.

కావలెను

హీట్ ట్రీట్ మెంట్‌లో అనుభవజ్ఞులైన ఆపరేటర్లు మరియు ప్రెస్ ఆపరేటర్లు వెంటనే కావలెను. హీట్ ట్రీట్ మెంట్‌లో అనుభవజ్ఞులైన వార్జిమెన్ కూడా కావలెను. అనుభవమున్నవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

ఇండియా లీఫ్ స్ప్రింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్

F-33 ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-18.

నోటీసు

ఇందుమూలమున సమస్త జనులకు తెలియవరచుటమేమనగా నా భర్త యగు బత్తిని లక్ష్మయ్య సా॥ హన్మకొండగారు తే. 29-11-62 న చనిపోయియుండిరి. వారి స్థిరచరాస్తులపై బా ప్రకారం నేను సర్వాధికార స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నాను. అయితే నాభర్త స్థిరచరాస్తుల వ్యవహారాలపై తమకులేని అధికారము ఉన్నట్లు చూపుతూ కొందరు లావాదేవీలు జరుపుతున్నట్లు నాకు సమాచారము చేరినది. ఇటువంటి అనధికార లావాదేవీలతో ఎవరు ఎలాంటి సంబంధం కల్పించుకొన్నా లీగల్‌గా చెల్లనేరదు. అందుకు నా బాధ్యత ఎంతమాత్రం ఉండబోదు.

ఇట్లు,

(సం) బత్తిని చెంద్ర